
సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 63
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.నవమి రా.6.58 వరకు, హస్త మ.12.16, వర్జ్యం రా.9.08 నుంచి 10.55 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.36 వరకు

## లాభాలతో స్టాక్ మార్కెట్‌లు


5లో

● కొనుగోళ్ల అండతో పుంజుకున్న సూచీలు ● 498 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ ● 166 పాయింట్ల వృద్ధి నమోదు చేసిన నిఫ్టీ


## నో డిటెన్షన్ విధానం రద్దు


6లో

● పాఠశాల విద్యపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం ● 5, 8 తరగతులు ఉత్తీర్ణత సాధించకుంటే రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష ● అందులోనూ ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో చదవాల్సిందే

## రోజ్‌గార్ మేళాతో
# దేశాభివృద్ధి

● 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు పంపిణీ ● యువత ఉద్యోగాలు పొందేందుకు ప్రధాని విజయ మంత్రం ● వర్చువల్‌గా ప్రసంగించి అభినందనలు తెలిపిన మోడీ ● యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకుంటాం ● మీ కోసమే రాత్రికి రాత్రే కువైట్ నుంచి వచ్చానని ప్రకటన


6లో

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్ర భారత్ వచ్చానని పేర్కొన్నారు.

## ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత


6లో

● హైదరాబాద్ సంస్థానంలో జన్మించిన శ్యామ్ బెనగల్ ● శ్యామ్ బెనగల్‌కు పేరు తెచ్చిన అంకుర్, మంథన్, జుబేదా తదితర సినిమాలు ● ఇటీవలే 90వ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న శ్యామ్ బెనగల్

## పనామా కెనాల్‌ను ఆక్రమిస్తాం

● అది మాజాతీయ ఆస్తి. జాతీయ, ఆర్థిక భద్రతకు అత్యంత కీలకం ● కాబోయే అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి ముందే రకరకాల ప్రకటనలు ● ట్రంప్ మార్క్ గిల్లికజ్జాలు ● మిత్రదేశాలనూ భయపెట్టేలా చేష్టలు ● తాజాగా పనామా, డెన్మార్క్ వంతు


6లో

## తెలుగు రాష్ట్రాల మధ్య
# ప్రాంతీయ చిచ్చు

● రాష్ట్రం ఏర్పడి పదేళ్లయిన మొదటిసారి ఆంధ్ర, తెలంగాణ వాదాలు ● తిరుపతిలో తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందని : మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వివాదాస్పద వ్యాఖ్యలు ● అల్లు అర్జున్ ఇంటిపై ఉస్మానియా విద్యార్థుల దాడి ● జై తెలంగాణ నినాదాలు ● ఇరు రాష్ట్రాల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండాల్సింది ● అల్లు అర్జున్ వ్యవహారంతో మరోసారి రగులుతున్న ప్రాంతీయ సెంటిమెంట్‌లు ● ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత మొదటిసారి ప్రాంతీయ సెంటిమెంట్ లు తెరపైకి వచ్చాయి. మూడు తరాల ఉద్యమం, 60 ఏళ్ల కొట్లాట, చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పదేళ్లు పూర్తయిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య సెంటిమెంట్ మరోసారి తెరపైకి వచ్చింది.


3లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## రోడ్డు కష్టాలకి మోక్షం

● పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు గొడవర్రు - రొయ్యూరు రహదారి నిర్మాణం దాదాపు పూర్తి ● రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● సుమారు 21 వేల మంది ప్రజలకు సాంత్వన


2లో

పెనమలూరు నియోజకవర్గం- కంకిపాడు బస్టాండ్ నుంచి గొడవర్రు మీదుగా రొయ్యూరు రోడ్డు. రెండు నెలల క్రితం నడిచేందుకు కూడా అనువుగా లేని పరిస్థితి నుంచి ఇప్పుడు సాఫీగా ప్రయాణం చేసేలా నిర్మాణం అవుతోంది. పాలకుడు మాటిస్తే కలలో కూడా మర్చిపోకూడదు అంటారు. గత రెండు నెల క్రితం కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్బంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదే వేదికపై పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గారు గొడవర్రు- రొయ్యూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నివేదించారు.

## ఏసుప్రభు అందరికీ ఆదర్శం


3లో

● ఏసుక్రీస్తు పరోపకారి ● సెంట్ యాంతోనీస్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ● పాల్గొన్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ఏసుప్రభు అందరికీ ఆదర్శమని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ మెట్టుగూడ లోని సెయింట్ ఆంథోనీస్ చర్చిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పాశం జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు,

## మున్షీని కలిసిన
# అల్లు అర్జున్ మామ

● టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌ను భేటీ ● మధ్యలోనే వెళ్లిపోవడంతో రకరకాల వార్తలు ● మీటింగ్‌పై క్లారిటీ ఇచ్చిన టీపీసీసీ చీఫ్


7లో

సంధ్య థియేటర్ ఘటన చుట్టూ తెలంగాణ రాజకీయాలు మంట పుట్టిస్తున్నాయి. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని బీఆర్ఎస్ తెగ ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లడం, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలవడం హాట్ టాపిక్‌గా మారింది.


## అంతా ఇంతే!



మీరు రాజకీయ రంగంలో రికార్డులు సృష్టిస్తే... మీ మనవడు చదరంగంలో రికార్డు సృష్టించారు

## మహిళలను కోటీశ్వరులను చేయడమే
# ప్రజా ప్రభుత్వం లక్ష్యం

● బ్యాంకర్లు దీర్ఘ దృష్టితో ఆలోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి ● ప్రజాభవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2లో

తెలంగాణ రైజింగ్.. ఆ కోణంలో బ్యాంకర్లు దీర్ఘ దృష్టితో ఆలోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు

## అజెండా లేదు.. అభ్యర్థీ లేడు


6లో

● భాజపా ఛార్జిషీట్ విమర్శలపై కేజ్రీవాల్ కౌంటర్ ● ఢిల్లీలో వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం ● ఆప్, బీజేపీ పరస్పర తీవ్ర విమర్శలు

## రాజ్యాంగాన్ని
# సవరించాలి

● బీసీ రిజర్వేషన్లను పెంచాలి ● బీసీల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి ● బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని జాతీయ బీసీ సంఘం నాయకులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.


3లో

## బీసీ నాయకుల బస్తీ బాట

● మేమూ మనుషులమే.. మావీ ప్రాణాలే.. బస్తీ వాసులు ● చట్టం ముందు అందరూ సమానమే ● అల్లు అర్జున్ దీనికి అతీతం కాదు ● అల్లు అర్జున్ అరెస్ట్ ముమ్మాటికీ సమర్థనీయమే ● న్యాయాన్ని కాపాడిన పోలీసులను అభినందిస్తున్నాము ● బస్తీ బాటలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్


3లో

## షేక్ హసీనాను అప్పగించండి


6లో

● భారత్‌కు బంగ్లా లేఖ ● న్యాయ ప్రక్రియలో విచారించేందుకు సహకరించండి

మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ కోరింది. ఇందుకోసం భారత్ను దౌత్యమార్గంలో సంప్రదించినట్లు తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూ భారతి చట్టం మాకు రెఫరండమే

● మనిషికి అన్నిటికంటే విలువైనది భూమి ● జీవితం భూమి చుట్టూ తిరుగుతుంది ● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత నియంతృత ప్రభుత్వం నలుగురి కోసం ఒకరిద్దరు కలిసి చట్టాన్ని తయారు చేస్తే... ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం నాలుకోట్ల మంది కోసం అందరి అభిప్రాయాలను... ఆలోచనలను... సూచనలను... సలహాలను... ప్రజల ఆకాంక్షలను పరిగణ లోకి తీసుకొని చట్టాన్ని రూపొందించాం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే భూభారతి రానున్న కాలంలో దేశంలోని ఎన్నో రాష్ట్రాలకు మార్గదర్శి కానుంది. ఇటువంటి బిల్లును చూసి బి ఆర్ ఎస్ నేతలకు కన్నుకుట్టింది. ఇటువంటి చట్టం చేయలేకపోయామే అన్న బాధ, భూభారతి ప్రజామోదం పొందిందన్న ఉక్రోషం వారికి నిద్ర పట్టనీయడం లేదు.

అందుకే శాసనసభలో గలాటా చేశారు. అయితే ప్రజలకు వీరి కపట నాటకం అర్థమయిపోయిందన్నారు. భూభారతి పేరులోనే ప్రత్యేకత ఉంది. భూమిని భారతదేశాన్ని కలిపే ఈ భూభారతి నిజంగా ప్రజలకు మంగళప్రదమైన హారతిని పడుతుంది. భూ యజమానుల జీవితాల్లో సరికొత్త కాంతులను ప్రసరింపజేస్తుంది. ముందుంది ముసళ్ల పండగ అంటుంటారు.. ఈ భూభారతి పూర్తిగా అమలులోకి వస్తే బి ఆర్ ఎస్ పెద్దలు దోచుకున్న భూముల వివరాలు బయటపడతాయి.. అప్పుడు తెలుస్తుంది ఈ చట్టం పవర్ ఏమిటో 2024 భూభారతి చట్ట మా ఇందిరమ్మ ప్రభుత్వానికి శ్రీరామరక్ష వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూ భారతి చట్టం మాకు రెఫరండమే అని స్పష్టం చేశారు.

మన దేశంలో కానీ రాష్ట్రం లో కానీ 2014కు ముందు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, సంస్కరణలు ఈనాటి వరకు కూడా రైతులకు సామాన్యులకు ఎంతో మేలు చేశాయి. 2020 నూతన రెవెన్యూ చట్టం... మరియు ధరణి పోర్టల్ కర్త, కర్మ, క్రియా... ధరణి ఒక విప్లవాత్మకం అని చెప్పిన... ఆనాటి ముఖ్యమంత్రి... ఈనాటి ప్రతిపక్ష కె.సి.ఆర్. తెలంగాణ సమాజంలో సృష్టించిన విధ్వంసం ఏమిటో ఈ ఇక్కడ ఉన్న మనందరికీ తెలిసిందేనన్నారు.



కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే

# ప్రజా ప్రభుత్వం లక్ష్యం

● బ్యాంకర్లు దీర్ఘ దృష్టితో ఆలోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి ● ప్రజాభవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రైజింగ్.. ఆ కోణంలో బ్యాంకర్లు దీర్ఘ దృష్టితో ఆలోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన తెలిపారు. 2024 ఖరీఫ్ సీజన్‌లో రూ.54,480 కోట్ల రుణాలు లక్ష్యం కాగా 44,438 కోట్లు, 81.57 శాతం విడుదల చేశారన్నారు. రబీ రుణాల పంపిణీకి నెలరోజుల సమయం ఉన్నందున వేగం పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకుకు జమ చేశామన్నారు. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాబోయే ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఆయన చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి వారితో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు.

## మాజీ ప్రధాని చరణ్ సింగ్‌కు లోక్‌దళ్ నివాళి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ప్రధాని చరణ్ సింగ్‌కు తెలంగాణ లోక్‌దళ్ పార్టీ నివాళి అర్పించింది. ఆయన జన్మదినం సందర్భంగా హిమాయత్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చరణ్ సింగ్ రైతు బాంధవుడని పేర్కొన్నారు. రైతుల కోసం ఆయన చేసిన కృషి మరువ లేదని పేర్కొన్నారు. నేటి యువత రాజకీయాల వైపు దృష్టి సారించాలని, చరణ్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని పుల్లూరి వెంకట రాజేశ్వర రావు తెలిపారు.

ఏసుక్రీస్తు బోధనలు

# సర్వమానవాళికి మార్గదర్శకం

● రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ● క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి సురేఖ ● వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫురాన్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు,వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

పుష్ప సినిమాపై

# సీతక్క కామెంట్స్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహా రాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికి పోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

# తెలంగాణ కొంగు బంగారం మన సింగరేణి..!

● కార్మికులకు కేటీఆర్ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కొంగు బంగారం మన సింగరేణి అని ఆయన కొనియాడారు. దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థగా పేరు గాంచిన సింగరేణి.. వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో మూల స్తంభంగా నిలిచిందని కేటీఆర్ ప్రశంసించారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన సింగరేణి.. బొగ్గు ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం సరికొత్త రికార్డులను సృష్టిస్తూ.. కార్మికుల పాలిట కల్పవల్లిగా, తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంగా మారింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ తరపున ఖచ్చితంగా వ్యతిరేకిస్తాం.. సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. సింగరేణి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. జై సింగరేణి! అంటూ కేటీఆర్ నినదించారు.

వ్యవసాయ రంగంలో

# కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మానవాళికి నిత్యావసరమైన ఆహారాన్ని పండించేందుకు, పంట పొలాల్లో ఎండనక, వాననక రైతన్నలు పడే కష్టం వెలకట్టలేనిది అని కవిత పేర్కొన్నారు. రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేసేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంటు, రైతు భీమా వంటి అనేక విప్లవాత్మక పథకాలు అమలు చేసి, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టింది అని ఆమె పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కేసీఆర్ గారి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది అని కవిత ప్రశంసించారు. జై కిసాన్.. జై తెలంగాణ!! అని కవిత నినదించారు.

# జనసేన కార్యకర్తలను కాపాడుకుంటుంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జనసేన పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందని తెలంగాణ జనసేన అధ్యక్షుడు శంకర్ కూడా అన్నారు. మాదాపూర్ జనసేన పార్టీ ఆఫీస్ నందు ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవసత్తు మరణించిన నల్గొండ జిల్లా మునుగోడు నియోజక వర్గముకు చెందిన జన సైనికుడు గంగాపురం వెంకటేష్ కుటుంబానికి, రంగారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంకి చెందిన జన సైనికుడు మహతి శ్రీనివాస్ కుటుంబానికి , మహబూబ్నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం కి చెందిన జన సైనికుడు కే. పవన్ కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు కుటుంబానికి 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, మరియు కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ పొన్నూరు శిరీష, వైస్ ప్రెసిడెంట్ నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఖిత, వైరా ఇంచార్జ్ ఎమ్మెల్యే కంటెసెంట్ సంపత్ నాయక్ మునుగోడు ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, హుజూర్నగర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు శివారెడ్డి, కిరణ్, కొల్లా శంకర్ ,ముకుంద , గ్రేటర్ లోని నాయకులు జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.



# అడిగినవాళ్లను అదరగొడుతుండు

● ప్రశ్నిస్తే పగబడుతుండు సీఎం ● రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి : సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్ అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఒర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబడుతుండని మండిపడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ.75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణ మాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు.

**ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..**

ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు. భారత ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిసెంబరు 25వ తేదీ నుంచి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల నిర్వహణ చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో డిసెంబరు 25 నుంచి ఏడాది పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాం అని, అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా సమాజ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబరు 24వ తేదీ మ. ఒంటిగంటకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వాజ్ పేయి గారి జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు సుధాన్షు త్రివేది ప్రారంభిస్తారు. డిసెంబరు 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ లలో వాజ్ పేయి గారి చిత్రపటానికి నివాళులర్పించి, శద్ధాంజలి ఘటించాలి. అన్ని మండల కేంద్రాల్లో శోభాయాత్ర నిర్వహించిన అనంతరం కూడళ్లలో వాజ్ పేయి స్మారకంగా సభలు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఫొటో ఎగ్జిబిషన్ తో పాటు వాజ్ పాయ్ కవితా సంపుటిని, దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ సదస్సులు, ప్రదర్శనల నిర్వహణ జరుగుతుందన్నారు. ప్రతి మండల, జిల్లా కేంద్రంలో బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ.స్వచ్ఛ భారత్ కార్యక్రమం, దవాఖానాల్లో రోగులకు పండ్లు, పేదలకు దుప్పట్ల పంపిణీతో పాటు వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ.హైదరాబాద్ లో ఉ. 11 గం.లకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వందమందితో రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. మ. 3 గం.లకు అంబేద్కర్ విగ్రహం నుంచి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు శోభాయాత్ర.సా. 4 గం.లకు బిజెపి ప్రాంత కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వాజ్ పేయి కవితా సంపుటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా సదస్సులు నిర్వహిస్తామన్నారు.




అల్లు అర్జున్ ఎపిసోడ్...

# కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. అయితే ఈ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు.

ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రవి కుమార్ కులతత్వం లేని నాయకుడు : ఆర్. కృష్ణయ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విద్యానగర్ బి.సి భవన్ నందు నూతనంగా యస్ రవికుమార్ ను రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఎంపి ఆఫీసు పీఆర్ఓ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య చేతుల మీదగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్. కృష్ణయ్యకి శుభాకాంక్షలు తెలియచేసారు. కులతత్వం, మతతత్వం లేని నాయకుడు ఆర్. కృష్ణన్న అని కొనియాడరు. అందరూ ఆర్.కృష్ణన్న బీసీల కులానికి నాయకుడని పరిమితం చేస్తుంటారు. కానీ విశేషం ఏమిటో తెలుసా.! ఆయన వద్దకు పనిమీద వెళ్ళిన ఎవరిని "కులం" అడగరని అన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజలకు తారతమ్య బేధాలు లేకుండా సేవ చేస్తారు. కులభేదం లేకుండా పేద వారిని ఆదరించి పని చేసే గొప్ప గుణం ఆయనకే సొంతం. కృష్ణన్నను బీసీలు, దళితులే కాదు అగ్రకులాల వారు కూడా అభిమానిస్తారని అన్నారు. అందుకు కారణం కృష్ణన్న ఇతర నాయకుల వల్లే బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, బీసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో, అంకితభావంతో పోరాడుతున్న నిస్వార్ధ పరుడని అగ్ర కులాల వారు కూడా గుర్తించడం, ప్రశంసించడం గొప్ప ప్రత్యేకత. కృష్ణన్న బీసీల, దళితుల అభివృద్ధి ప్రగతిని, వికాసాన్ని కోరుకునే నాయకుడే తప్ప, ఇతర కులాల అభివృద్ధికి వ్యతిరేకం కాదు. అంతే కాదు అగ్రకులాల వారు పని మీద వస్తే వారికి కూడా సహాయం చేస్తారని అన్నారు.

# మోహన్ బాబుకు షాక్

● తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ● ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నటుడు మంచు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మోహన్‌బాబుపై రాచకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు అయ్యింది. ఈ నేపథ్యంలో మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై గతంలో హైకోర్టులో విచారణకు రాగా.. ఈరోజు మరోసారి మోహన్ బాబు పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. మరోవైపు మోహన్ బాబు అరెస్ట్ కోసం రాచకొండ పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈనెల 24 వరకు మోహన్ బాబుకు కోర్టు గడువు ఇచ్చిందని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 24 తర్వాత మోహన్‌బాబుకు నోటీసులు ఇస్తామని, చట్టపరమైన చర్యలు ఉంటాయని సీపీ వెల్లడించారు. అయితే నోటీసులు ఇచ్చినప్పటికీ కోర్టుకు హాజరుకాని పక్షంలో తగిన చర్యలు ఉంటాయని పోలీసులు చెబుతున్నారు. విచారణకు రావాల్సిందిగా మోహన్‌బాబుకు పోలీసులు నోటీసులు జారీ చేయనుండగా.. విచారణకు వచ్చేందుకు సమయం కావాలని మోహన్ బాబు కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ ఖాయమని రాచకొండ పోలీసులు చెబుతున్నారు. కాగా.. జన్‌పల్లిలో మంచు మోహన్‌బాబు, మంచు మనోజ్‌కు మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో.. ఆ వార్తలను కవరేజ్ చేసేందుకు వచ్చిన ఓ మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే.

దీంతో సదరు జర్నలిస్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ దాడి నేపథ్యంలో మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేయగా.. జర్నలిస్టు సంఘాల ఆందోళనలతో ఆ కేసు కాస్తా హత్యాయత్నం కేసుగా మార్చారు. అనంతరం మోహన్‌బాబు కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పోలీసుల నోటీసులకు కూడా స్పందించలేదు. దాంతో మోహన్‌బాబు పరారయ్యారంటూ మీడియాలో కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వీడి బయటకు వచ్చిన మోహన్ బాబు.. తనకు ఆరోగ్యం సరిగా లేదని.. విశ్రాంతి తీసుకుంటున్నానని, మెడికేషన్‌లో ఉన్నానని పోలీసులకు సమాచారం అందించారు. అలాగే ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో భాగంగా మోహన్ బాబు పిటిషన్‌పై రెండు సార్లు విచారణ జరుగగా నేటికి వాయిదా వేసింది. ఈరోజు విచారణలో భాగంగా ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసుల నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ తప్పదా... మోహన్ బాబు విషయంలో ఏం జరగబోతోంది అనే ఉత్కంఠ సర్వాత్ర నెలకొంది.

# ఏసుప్రభు అందరికీ ఆదర్శం

● ఏసుక్రీస్తు పరోపకారి ● సెంట్ యాంతోనీస్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ● పాల్గొన్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏసుప్రభు అందరికీ ఆదర్శమని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ మెట్టుగూడ లోని సెయింట్ ఆంథోనీస్ చర్చిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పాశం జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ బాడీబిల్డర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం వికలాంగులకు అన్నదాన కార్యక్రమం తో పాటు వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షుడు గంట శ్రీనివాస్ గౌడ్, సుబ్బు నాయుడు, మల్లారెడ్డి, సలీం, రామారెడ్డి ,రమాదేవి, కిరణ్మయి, సువర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుట్టను మింగేస్తున్న అధికారులపై నిరసన గళం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ గుట్టలను లావణి పట్టా భూమి అంటూ తహశీల్దార్ భూ కబ్జాకారులతో కు మ్మక్కై సమస్యను ప్రక్కదారి పట్టిస్తున్నారని శివనేని గూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత దేవనక దేవేందర్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా చిట్యాల మండలం శివనేని గూడెం(చిట్యాల మున్సిపాలిటీ పరిధి)లోని సర్వే నెం.36 లోని 18 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిలోని సుమారు 3 ఎకరాల గుట్టను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరో పించారు. ఈ విషయాన్ని ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లిన్నా స్పందించి, తక్షణమే ఎమ్మార్వోకు ఫోన్ చేసి కబ్జాదారులకు నోటీసులు ఇచ్చి, కఠిన చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆర్డీఓ ఆదేశాలను ఎమ్మార్వో బేఖాతరు చేస్తున్నారని అన్నారు.



# రాజ్యాంగాన్ని సవరించాలి

● బీసీ రిజర్వేషన్లను పెంచాలి ● బీసీల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
● బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని జాతీయ బీసీ సంఘం నాయకులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, అంజి అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. కులగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పెంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోదలు యుండవన్నారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామ రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి.

సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు.

1. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బి.సి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి. 2. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించిన తర్వాత విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు 29 శాతం నుంచి జనాభా ప్రకారం 50శాతంకు రాహుల్ గాంధీ పెంచుతాం అని ప్రకటించారు. 3. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి. 4. ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం యున్న 11 పెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలన్నారు.

## సినీ నటులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే షాకింగ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాజకీయాలు అల్లు అర్జున్ వివాదం చుట్టూనే తిరుగుతున్నాయి. అల్లు అర్జున్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. గొప్ప వాళ్ళం అని విర్రవీగే సినీ నటులకు ఎమ్మెల్యే యెన్నెం సూటి ప్రశ్న వేశారు. సినీ నటులు ఎవరైనా స్కూళ్లను, హాస్పిటల్స్‌ను దత్తత తీసుకున్నారా అని నిలదీశారు. సామాజిక అంశాలపై స్పందించడానికి కూడా సినీ నటులు డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. సినీ తారలు సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా నటిస్తున్నారన్నారు. పిల్లలకు పుస్తకాలు ఇద్దామని అంటే తనకేం వస్తుందని ఒక నటుడు అన్నారన్నారు. సినీతారలు రాతి హృదయంతో ఉంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ముప్పై వేల జీతం వచ్చినా మూడు వేల రూపాయలతో టికెట్ కొని సినీతారల స్టార్ డం కాపాడుతున్నారన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే రామ్ చరణ్, అల్లు అర్జున్ వస్తారని నమ్మకం లేదని.. ఈ నటుల కంటే సోనూ సూద్ నయమన్నారు. ఈ నటుల కంటే సమంత, మంచు లక్ష్మి ఎంతో ఆదర్శంగా ఉంటారని తెలిపారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ కృత్రిమ సమాజంలో బతుకుతున్నారన్నారు. అర్ధరాత్రి పబ్బుల్లో, గోవాలో పార్టీల్లో నటులు ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బందులు వస్తే కనీసం ఒక్కరూ కూడా స్పందించరని మండిపడ్డారు. పాపులారిటీలో సినీ నటుల కంటే రాజకీయ నాయకులు తక్కువగా కనిపిస్తారు కానీ ప్రజా సంబంధాల విషయంలో తామే చాలా బెటర్ అని అన్నారు. ప్రజలను మనుషులుగా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు.

# బీసీ నాయకుల బస్తీ బాట

● మేమూ మనుషులమే.. మావీ ప్రాణాలే.. బస్తీ వాసులు ● చట్టం ముందు అందరూ సమానమే ● అల్లు అర్జున్ దీనికి అతీతం కాదు ● అల్లు అర్జున్ అరెస్ట్ ముమ్మాటికీ సమర్థనీయమే ● న్యాయాన్ని కాపాడిన పోలీసులను అభినందిస్తున్నాము ● తమ బస్తీలో వీధి దీపాలు లేవని చరవాణి వెలుగులో నిరసనలు ● బస్తీ బాటలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వివిధ గ్రామాల నుండి జిల్లాల నుండి బతుకుదెరువు కోసం హైదరాబాద్ మహానగరంలోని బస్తీకులకు చేరుకున్న బీసీ ఎస్సీ ఎస్టీలు నగరంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి పద్మావతి నేతృత్వంలో ముషీరాబాద్ 89వ డివిజన్లోని బాపునగర్ బస్తీలో ఏర్పాటు చేసిన బస్తీ పాట కార్యక్రమానికి పెద్ద ఎత్తున బస్తివాసులు హాజరై తమ సమస్యలను నివేదించారు. బస్తీ వాసులు కరెంటు పోల్స్ లేవని, చరవాణి వెలుగుతో నిరసన వ్యక్తం చేశారు ..బస్తీ వాసులు తమకు కరెంటు సరిగ్గా ఉండటం లేదని దీనివలన ఆడపిల్లలకు తమ బస్తీలో రక్షణ లేదని ఆవేదన వక్తం చేసారు. డ్రైనేజీ, వాటర్ సమస్యలు అతల కుతులం చేస్తున్నాయని అన్నారు. తార, బిక్షపతి, విమల, శారదా తదితర స్థానికులు పింఛలు అప్లై చేసిన రాలేదని చెప్పారు. ఆధార్ కూడా ఇవ్వలేదని రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్ని పథకాలకు రేషన్ కార్డు కావాలని ఏ పథకాలు ఇస్తాలేరని ఆవేదన వక్తం చేసారు. కూలీ నాలితో సంపాదించే సొమ్మంతా పిల్లల చదువు కోసం వైద్యం నిమిత్తం ఖర్చు అవుతుందని అందుకే ప్రతి డివిజన్లో ప్రభుత్వ పాఠశాలను, కళాశాలలను , 25 పడకల ఆసుపత్రి, షాదీఖానాలు కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు దాసు సురేశ్ స్పందిస్తూ ఇటీవల అల్లు అర్జున్ ఉదంతంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన భారతి అనే యువతి పట్ల హీరో అల్లు అర్జున్ అనుచితంగా వ్యవహరించటం పట్ల బస్తీ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు .. తమవీ ప్రాణాలేనని , తమ జీవితాలకు విలువ ఉటుందని , చట్టం ముందు అందరూ సమానమేనని వివరించారు. సినీ తారలు సినిమాలో మాత్రమ. హీరోలనీ ప్రజల ప్రాణాలతో చలగాటమాడితే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించారు.. తారలు సామాజిక



బాధ్యతతో వ్యవహరించాలన్నారు. భారత దేశంలో పుట్టిన ప్రతీ మానవుడికి , పుట్టిన ప్రతి ప్రాణం కి, సమాన విలువ ఉంటుందని.దురదృష్టవశత్తు నేడు న్యాయం సంపనులకు మాత్రమే అందుబాటులో ఉందనీ ,. పేదలకు న్యాయం పొందడం గుదిబండలా మారిందని తెలిపారు.

పేద ప్రజల తమ హక్కులను కాపాడుకునేవిదంగా ప్రభుత్వం సహకరించాలని ,బస్తీ వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బాపూ నగర్ బస్తి పెద్దలు సత్యనారాయణ, తాళ్ళపాక భాగ్య లక్ష్మి , రాష్ట్ర మహిళా కార్యదర్శి , రాధిక ముదిరాజ్ , జ్యోతి గౌడ్ , లక్ష్మీ , బొమ్మ నరేందర్ ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భారత మురళీధర్ , మరియు అనేకమంది స్థానిక బస్తివాసులు పాల్గొన్నారు.

## వంగరలో నవోదయ విద్యాలయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్లోని లక్ష్మి గార్డెన్స్లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు.



# తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ చిచ్చు



● రాష్ట్రం ఏర్పడి పదేళ్లయిన మొదటిసారి ఆంధ్ర, తెలంగాణ వాదాలు ● తిరుపతిలో తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందని : మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వివాదాస్పద వ్యాఖ్యలు ● అల్లు అర్జున్ ఇంటిపై ఉస్మానియా విద్యార్థుల దాడి ● జై తెలంగాణ నినాదాలు ● ఇరు రాష్ట్రాల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండాల్సింది ● అల్లు అర్జున్ వ్యవహారంతో మరోసారి రగులుతున్న ప్రాంతీయ సెంటిమెంట్‌లు ● ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత మొదటిసారి ప్రాంతీయ సెంటిమెంట్ లు తెరపైకి వచ్చాయి. మూడు తరాల ఉద్యమం, 60 ఏళ్ల కొట్లాట, చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పదేళ్లు పూర్తయిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య సెంటిమెంట్ మరోసారి తెరపైకి వచ్చింది. పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ లో డిసెంబర్ 4వ తేదీన సినిమా చూసి వెళ్తున్న సమయంలో జరిగిన తొక్కేసలాటలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలి వానగా మారి ఏకంగా అసెంబ్లీలో చర్చ జరిగి రాజకీయం పులుముకుంది. తిరుపతి పర్యటన సందర్భంగా మాజీమంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తిరుపతిలో తెలంగాణ ప్రాంతం వారికి అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయం మరవకముందే హైదరాబాదులో అల్లు అర్జున్ ఇంటిపై ఉస్మానియా యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు దాడి చేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ విషయమై ఇరు రాష్ట్రాల మధ్య మరోసారి సెంటిమెంటు రగడ తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టుపక్కల సీమాంధ్రకు చెందిన ప్రాంతాలవాసులు అధికంగా నివాసం ఉండడంతో పాటు సినీ ఇండస్ట్రీతో మొదలుకొని పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, భవన నిర్మాణ సంస్థలు అధిక శాతం సీమాంధ్ర పెట్టుబడుదారులవే.

అయితే అజాగా అల్లు అర్జున్ వ్యవహారంతో గతంలో మరెన్నో లేని విధంగా ఆయన ఇంటిపై దాడి చేయడంతో మరొక్కసారి తెలంగాణ నినాదం తెరపైకి వచ్చింది. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సైతం తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టే విధంగా తిరుపతిలో మాట్లాడడంతో మీరు రాష్ట్రాలకు సంబంధించిన మేధావులు మరోసారి ఈ విషయంపై చర్చించుకోవడం విశేషం. ఎన్నడు లేని విధంగా హైదరాబాద్ కేంద్రంగా ఈ ఘటనలు చోటు చేసుకోవడంతో దేశవ్యాప్త దృష్టి హైదరాబాద్‌ను సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం సినీ ఇండస్ట్రీస్ లో ఇంత తారా స్థాయికి వెళ్లలేదు. తాజాగా జరుగుతున్న ఘటనలు ఎటువైపు వెళ్తాయో తెలియలేని పరిస్థితి నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే టాపిక్. మొన్నటి వరకు ఓ రేంజ్‌లో చర్చలు సాగినా, ఇప్పుడు పొలిటికల్ టచ్ తో మరింతగా రచ్చబండ చర్చలు సాగుతున్నాయి. ఇంతకు ఆ టాపిక్ కూడా మీకు తెలిసిందే. అదేనండీ అల్లు అర్జున్ వర్సెస్ తెలంగాణ ప్రభుత్వం. ఈ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు ప్రజల మద్దతు ఉన్నప్పటికీ, కొన్ని పార్టీలు మాత్రం ఇదే అదునుగా భావించి తెగ కామెంట్స్ చేస్తున్నాయి.

పుష్ప 2 సినిమా క్రేజ్ అంతా ఇంతా కాదు. సినిమా రిలీజ్ అయింది. హిట్ కూడా కొట్టింది. ఈ సినిమా విడుదలైన సమయం ఏమో కానీ సంధ్య థియేటర్ వద్ద జరిగిన దుర్ఘటన మాత్రం ఇప్పుడిప్పుడే బన్నీని వదిలేలా లేదు. సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చిన సమయంలో తొక్కిసలాట జరిగి ఒక మహిళ మారిటీ చెందారు. అలాగే ఓ బాబు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. చట్టం తన పని తాను చేసుకు పోతుందనే రీతిలో కేసు నమోదైంది. అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. వెంటనే బెయిల్ పై కూడా విడుదలయ్యారు. తాజాగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈ ఘటనకు అల్లు అర్జున్ నిర్లక్ష్య వైఖరి కారణమంటూ కామెంట్స్ చేశారు.

ఇలా ఒక ప్రాణం పోయింది. మరో బాబు హాస్పిటల్ పాలయ్యాడు. ప్రభుత్వం తరపున భాదిత కుటుంబానికి రూ. 25 లక్షలు కూడా అందజేశారు. అయితే ఇక్కడే రెండు పార్టీలు మాత్రం భిన్న వాదన వినిపిస్తూ, ఇదే మా నినాదం అంటూ చాటింపు వేస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ హీరో అల్లు అర్జున్ కు అండగా నిలుస్తున్నాయి. అది కూడా కేసులో అలా అల్లు అర్జున్ అరెస్ట్ కాగానే, బీఆర్ఎస్, వైసీపీ పార్టీలు అరెస్ట్ అప్రజాస్వామ్యమని నినదించాయి. కానీ భాదిత కుటుంబానికి మద్దతుగా ఒక్క మాట కూడా వీరు పలకలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హీరో హీరోనే కానీ, అక్కడ ఓ తల్లి తన కుమార్తెకు దూరమైంది. ఓ కొడుకు తల్లికి దూరమయ్యాడు. ఈ విషయంపై ఒక్క మాట కూడా రెండు పార్టీల నేతలు నోరు మెదపలేదని కాంగ్రెస్ విమర్శిస్తోంది.

### మరోసారి తెలంగాణ సెంటిమెంట్ సార్

తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ తెరమీదకు వచ్చింది. ఆంధ్ర, తెలంగాణ అనే అంశాలు ప్రజల్లో చర్చకు దారితీశాయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆంధ్ర, తెలంగాణ అంశాలు కనుమరుగయ్యాయి. ప్రాంతాలు వేరైనా అందరం తెలుగు ప్రజలే అనే విధంగా సమిష్టిగా ముందుకెళ్తున్నారు. కాగా తాజా ఘటనలు చూస్తుంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయం నాటి పరిస్థితులు ఏర్పడుతాయా? అనే ఆందోళన ప్రజల్లో ఏర్పడింది. రాష్ట్రం ఏర్పడి ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న సమయంలో మధ్య మళ్లీ ప్రాంతీయ అంశాన్ని లేవనెత్తడంతో ఏం జరుగుతుందోననే చర్చ సాగుతోంది. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ అవసరం. ఇలాంటి ఘటనలు జరగకుండా సినిమా పరిశ్రమ కూడా పరిశీలన చేయాలి.. పరిష్కరించుకునే ప్రయత్నం జరగాలి . కానీ తెలుగు రాష్ట్రాల నేతల ప్రకటనలు జరుగుతున్న ఘటనలు విద్వేషాలకు దారి తీసేలా ఉన్నాయి. ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయి ప్రజలుగా కలిసుందాం అనే నాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి.. అలా కాకుండా మళ్లీ ప్రజల మనోభావాల మధ్య విభజనలు వచ్చే వరకు నడవాలనేది ఈ సందర్భంగా కొన్ని రాజకీయ పార్టీల ప్రయోగంగా కనిపిస్తుంది. పుష్ప2 సినిమా విడుదల సమయంలో డిసెంబర్ 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చానీయాంశంగా మారింది. ఈ ఘటనపై రాజకీయ నాయకుల కామెంట్లు వల్ల పరిస్థితి మారిపోయింది.

### తెలంగాణ ఆవిర్భావం నుంచి సీఈఐజీ పోస్టులో ఆంధ్ర ఆఫీసర్లే

ఆంధ్ర, తెలంగాణ పంచాయితీ మళ్లీ తెరపైకి వచ్చింది. కొట్లాడి, అమరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో మళ్లీ ఈ వివాదం రాజుకుంది. ఒక్క పోస్టు.. తెలంగాణ, ఆంధ్ర ఉద్యోగుల నడుమ చిచ్చు రాజేసింది. విద్యుత్ శాఖ లో ప్రధాన పోస్టుల్లో పలువురు ఆంధ్ర ఆఫీసర్లను నియమించారు. దీనిని ఉద్యోగులతో పాటు యావత్ తెలంగాణ సమాజం తప్పుపడుతోంది. స్వరాష్ట్రంలో ఇంకా ఆంధ్రుల పెత్తనమేంటని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి సీఈఐజీ పోస్టులో ఆంధ్ర అధికారులే కొనసాగుతూ వచ్చారు. ప్రస్తుతం ఖాళీ అయిన సీఈఐజీ స్థానంలో ఆంధ్ర అధికారినే నియమించాలని ఏపీకి చెందిన రిటైర్ అయిన పలువురు సిఫారసు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇది శాఖలో చర్చనీయాంశంగా మారింది. గత ఆఫీసర్లు చేసిన అక్రమాలు వెలుగులోకి రాకుండా ఉండేందుకే.. ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారినే నియమించాలని వారు పట్టుపడుతున్నట్టు సమాచారం.

### పార్టీల ఉనికిని కాపాడుకొనేందుకు, సినిమా రంగం మద్దతు

కూడగట్టుకొనేందుకు బీఆర్ఎస్, వైసీపీ లు అదేపనిగా అల్లు అర్జున్ ను మోస్తున్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఒక పేద కుటుంబంలో జరిగిన దుర్ఘటనపై మాట్లాడని నోర్లు, ఇప్పుడు అల్లు అర్జున్ కు మద్దతుగా స్వరం కలపడంపై స్వంత పార్టీల నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ఏది ఏమైనా అల్లు అర్జున్ విషయంలో బీఆర్ఎస్, వైసీపీ ముందుగా స్పందించి, ఇప్పుడు ప్రజా మద్దతు భాదిత కుటుంబానికి రావడంతో నాలుక్కరుచుకున్నాయట! మరోవైపు ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అధికార పార్టీ నాయకులు మంత్రులు సినీ ఇండస్ట్రీస్ ఏపీకి రావాలని ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీలో విదేశాలను మించి షూటింగ్ స్పాట్స్ ఉన్నాయని సుదీర్ఘ తీర ప్రాంతం షూటింగ్ లకు ఉంటుందని వెల్లడిస్తూ ఏపీ సినీ పరిశ్రమ విశాఖ కేంద్రంగా పనిచేసేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే టిడిపి ఏపీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ కు సినీ పరిశ్రమ తరలివస్తే సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి చొరవ చూపించేలా తాను ముఖ్యమంత్రితో మాట్లాడతానని చెప్పడం విశేషం. ఈ పరిణామాలు ఎటువైపు దారి చూస్తే కాలమే నిర్ణయించాలి.

### కౌశిక్ రెడ్డి వ్యవహారంలో

ఆ మధ్య . బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి.. ఆంధ్రవాళ్లపై . తెలంగాణ పవర్ చూపిస్తామని హెచ్చరించడంతో ఆ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, అరెకెపూడి గాంధీ మధ్య మాటల యుద్ధం,. సవాళ్లు ప్రతిసవాళ్లు నడుమ గాంధీ రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని.. లేకుంటే చీరగాజులు పంపుతామన్న కౌశిక్ వ్యాఖ్యలను గాంధీ సీరియస్‌గా తీసుకుని అనుచరులతో కలిసి కౌశిక్‌రెడ్డి ఉంటున్న గేటెడ్ కమ్యూనిటీకి చేరుకొని ఇంటిపై దాడి చేసిన విషయం విదితమే. ఈ ఘటనపై కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చర్యకు ప్రతిచర్య ఉంటుందని, తెలంగాణ బిడ్డలం.. ఆంధ్రవాళ్లు వచ్చి దాడి చేస్తే ఊరుకుంటామా.. తెలంగాణ పవరేంటో చూపిస్తాం అని హెచ్చరించారు. దీంతో ఒక్కసారిగా తెలంగాణ, ఆంధ్ర అంశాలు తెరమీదకు వచ్చాయి. గ్రేటర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. గందరగోళానికి దారితీశాయి. ఇద్దరి మధ్య పంచాయితీ కాస్త ప్రాంతీయ విభేదాలకు దారితీస్తాయా? అనే చర్చ జరిగింది.

### తిరుపతిలో శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలు



తెలంగాణ ఏర్పాటైన 10 ఏళ్లలో ముఖ్యంగా వ్యాపార, అధికార పదవుల్లో ఆంధ్రా ప్రజలు అత్యధికంగా లబ్ధి పొందారని కానీ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో తెలంగాణ ప్రజాప్రతినిధులపై వివక్ష చూపుతున్నారని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు గతంలో కల్పించిన సదుపాయాలను ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో బిఆర్ ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలు కూడా చిచ్చుకు ఆజ్యం పోసేలా ఉన్నాయన్నది పరిశీలకుల మాట. తెలంగాణలో ఎక్కడా ఆంధ్రా తెలంగాణ ప్రజల మధ్య విబేధాలు లేవన్నారు. తెలంగాణపై వివక్ష ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఆంధ్రా ప్రజలు తెలంగాణలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడంతో . ఆయన చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి.

### బీఆర్ఎస్‌కు అండగా నిలిచిన సెటిలర్ ఓటర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సెటిలర్లు అండగా నిలిచారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఆంధ్రప్రాంత ప్రజలు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో గులాబీకి పట్టం కట్టారు. గ్రేటర్ పరిధిలో 16 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించారు. జాతీయ పార్టీలను కాదని కేసీఆర్‌కు అండగా నిలిచారు. ఏ ఎన్నికలు వచ్చినా వారి ఓట్లు కీలకం. బీఆర్ఎస్‌కు 39 అసెంబ్లీ స్థానాలు వస్తే... మెజార్టీ స్థానాలు గ్రేటర్ నుం చే వచ్చాయి. పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కడంలోనూ గ్రేటర్‌ది కీలకపాత్ర అని చెప్పొచ్చు.

केनरा बैंक Canara Bank
भारत सरकार का उपक्रम
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

**SALE NOTICE**
**ASSET RECOVERY MANAGEMENT BRANCH, COIMBATORE**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 లోని రూల్ 8 (6) నిబంధనతో సహా చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు ప్రకటన**

కెనరా బ్యాంక్ యొక్క సంబంధిత శాఖ యొక్క అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/ వసూలు చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, 29.01.2025న "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏది ఉందో అక్కడ ఉన్నది ఉన్నట్లుగా" అనే ధరలకు విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **కెనరా బ్యాంక్, కోయంబత్తూర్** యొక్క ఆస్తి రికవరీ నిర్వహణ శాఖకు క్రింద పేర్కొన్న మొత్తాన్ని రికవరీ చేయడానికి 29.01.2025న విక్రయించబడుతుంది:

**రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు మరియు చిరునామా** : [1.1 M/s వివిన్స్ ఫ్యాషన్, 57/1, కాశీపలయం రోడ్, విజయపురం పోస్ట్, నల్లూర్, తిరుపతి - 641606. 2. **కాస్టన్ రాజేష్ ఇగ్నేషియస్,** నెం 181, నారాయణసామి నగర్, 4వ ఎక్స్‌టెన్షన్, అమరజోతి గార్డెన్, TC మార్కెట్, కాంగేయం రోడ్, తిరుపూర్-641604. [3.] **వినీత రాజేష్,** W/o గాస్టన్ రాజేష్, నం.181, నారాయణసామి నగర్, 4వ ఎక్స్‌టెన్షన్, అమరజోతి గార్డెన్, T C మార్కెట్, కాంగేయం రోడ్, తిరుప్పూర్-641604.
**16.12.2024 నాటికి మొత్తం బాధ్యతలు: రూ. 2,84,39,907.92 (రూపాయలు రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల ఏడు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే)** బ్యాంకు అదనపు వడ్డీ మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలతో సహా చెల్లించాలి.

**ఆస్తి వివరణ:** హైదరాబాద్‌లోని హిమ్యత్ నగర్‌లోని స్ట్రీట్ నెం.8 వద్ద ఉన్న GHMC నెం.3-6-594/401 ప్రాంగణంలో ఉన్న "శారద గోపాలన్ అపార్ట్‌మెంట్స్"లోని 4వ అంతస్తులోని ఆ ఫ్లాట్ నెం.401, 1074 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సాధారణ ప్రాంతంతో సహా, 53.36 చదరపు గజాలలో 26 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమితో, మొత్తం 1174 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న మరియు ఫ్లాట్ నెం.401లో భాగం. ఉత్తరం: ఫ్లాట్ నెం.401, దక్షిణం: కారిడార్ & లిఫ్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఫ్లాట్ నెం.402.
**రిజర్వ్ ప్రైస్: 69,00,000/-** **EMD Rs.6,90,000/-** **BID MULTIPLIER : Rs.1,00,000/-**
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను 27.01.2025న లేదా అంతకు ముందు సాయంత్రం 5.00 గంటలలోపు జమ చేయాలి.

**DATE & TIME OF E- AUCTION : 29.01.2025**
**TIME : 11 : 30 AM to 12 : 30 PM**
(అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కరికి 5 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపుతో)
**పైన పేర్కొన్న ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 24.01.2025**
**సమయం : ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య.**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "E-వేలం" లింక్‌ను చూడండి లేదా చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, కోయంబత్తూర్ (ఫోన్ నెం. 0422-2555655, మొబైల్ నంబర్: 77080 44313) ని ఈ-మెయిల్: cb4712@canarabank.com కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినములలో సంప్రదించవచ్చు.

ఈ-వేలం పోర్టల్: httns://baanknet.com/

తేదీ : 16.12.2024
స్థలం : కోయంబత్తూర్

అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

అదేమి కాల కర్మమో గాని,ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలి కాలాలు మనల్ని గజ గజ వణికించేవి.కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి, చలికాలాలు మనుషులను గజ గజ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరు చెమటలు పట్టిస్తున్నాయి అనేమాట సత్య దూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వేటర్లు,మఫ్లర్లు,శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీల్లేక వెలవెల బోతున్నాయి అంటే పరిస్థితులు ఎలా తయారు అయ్యాయో మనం ఇట్టే ఊహించుకోవొచ్చు.ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.ఒక విధంగా చెప్పాలంటే ఇలాంటి ప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గల ప్రధాన కారణాలను గురించి ఒక్కసారి మనం విశ్లేషించాల్సి వస్తే జనాభా పెరుగుదల, పారిశ్రామిక విప్లవ ఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయంతో సహా రకర కాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల,మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రో ఉత్పత్తుల్లో పెరుగుదల,ఇలా వీటన్నింటి ఫలితం గానే వాతావరణలో కర్బన ఉద్గారాల పెరుగుదల భూతాపాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. అదేవిధంగా వెచ్చని చలికాలం వరుసగా వస్తుంటే వ్యవ సాయా నికి చాలా తీవ్ర స్థాయిలో కూడా నష్టాలు తప్పవు.పంట దిగుబడుల్లో దాదాపు 25 శాతం పైగా నష్టం వాటిల్లే అవకాశాలు సైతం వుంటాయని బ్రిటన్ కు చెందిన

## వెచ్చబడుతున్న చలికాలాలు

జాన్ ఇనిస్ సెంటర్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల్లో తేల్చి చెప్పారు. ఎందుకంటే ప్రతికూల వాతావరణం మూలాన పొలాల్లో నాటిన మొక్కలు చురుకుదనాన్ని కోల్పోతాయి. ఫలితంగా వ్యవసాయ పంటల దిగుబడి చేతికి రావాల్సిన కాలం పెరుగుతుంది, పంట లకు చీడ పురుగుల బెడద ఎక్కువవుతుంది.ఈ అగమ్యగొచర పరిస్థి తులు రైతుల,వ్యవసాయ కార్మికులతో పాటు పాడి పశువుల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి.అదేవిధంగా వెచ్చని చలికాలాల వల్ల కార్చిచ్చుల ముప్పు పెరిగి పంట భూములకు,గడ్డి భూములకు తీరని నష్టం వాటిల్లుతుంది. ఇంకా చెప్పుకుంటూ పోతే ఇలా చలి కాలాలు వెచ్చబడటం మూలాన హిమాలయాలతో సహా ప్రపంచంలోని పలు మంచు పర్వతాలపై పేరుకునే మంచు మందం తగ్గిపోతుంది.ఒక విధంగా చెప్పాలంటే పర్వతాలపై మందంగా పేరు కునే మంచు వేసవి కాలంలో నదుల్లోని నీటికి ఆధారం.ఆ విధంగా మంచు మందం తగ్గిపోవడం వల్ల నదుల్లోకి నీటి ప్రవాహం కూడా ఆ మేరకు తగ్గుతుంది. తత్ఫలితంగా పలు ప్రాంతాల్లో తాగునీటికి,సాగు నీటికి కట కట ఏర్పడి, కరువు కాటకాలు తలెత్తుతాయి.నేలలోని తేమ ఇంకిపోయి సున్ని తమైన పలు వృక్ష జాతులు అంతరించి పోతాయి. అదేవిధంగా ఈ ఆనారోగ్య పరిస్థితుల మూలాన కార్చిచ్చులు సైతం విపరీతంగా పెరుగుతాయి అనే మాట అక్షర సత్యం.

ఏదిఏమైన ఇప్పటికయినా ఎలాగైనా భూతాపాన్ని అరికట్టేందుకు మన పాలకులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోతే మాత్రం 2050 – 2100 మధ్య కాలానికి పరిస్థితులు మరింతగా దిగజారి,వేసవి బాధలు మూడు రెట్లు పెరగ డమే కాదు,తద్వారా అత్యంత విపత్కర పరిస్థితులు తప్పవని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు అంటే మనమంతా అత్యంత ప్రమాదకర పరిస్థితుల అంచుల్లో ప్రయాణం,జీవనం సాగిస్తున్నాం అన్న మాట.ఏమైనా గంగా నది పరివాహక ప్రాంతంలోని నగరాల్లో పరిశ్రమల పెరుగుదల,దేశ వ్యాప్తంగా మోటారు వాహనాల వినియోగంలో పెరుగుదల వంటి అంశాలు చలి కాలాలు ఏడాదికేడాది వెచ్చబడేందుకు ప్రదాన కారణభూతమ వుతున్నాయి. అంతేకాదు ఇలాంటి ప్రతికూల వాతావరణ మార్పులు శరవేగంగా చోటు చేసుకుంటున్న దేశాల్లో చైనా,అమెరికా వంటి దేశాలు మొదటి రెండు స్థానాల్లో నిలిస్తే,మన భారతదేశం మూడవ స్థానంలో నిలువడం అనేది ఎంతైనా ప్రమాద ఘంటికలు మ్రోగించే అత్యంత అపాయకరమైన పరిస్థితులే మన భారతదేశ వాసులకు సంప్రాప్తించాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.

# ఉనికే ప్రశ్నార్థకం అయిందన్న ఉక్రోషం!



■ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే విపక్షం వీరంగం ■ సర్కారు పై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఉందన్న భ్రమలు ■ ఉద్యమబాట పట్టడానికి మనం కలిసి నడవాలంటూ బెంగళూరు పేలస్ కు ■ నీతి భాహ్యరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిన విపక్షనేత ■ నేను అబద్ధం చెప్పను అని చెప్పుకోవడం ఆత్మవంచన

నీరుకొండ ప్రసాద్
9849625610

రాజకీయంగా తన ఉనికే ప్రశ్నార్థకం అయిందన్న ఉక్రోషంతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే అన్ని రంగాలలోరాష్ట్రం అధో గతి పాలమయిందని,కూటమి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నట్టు చిత్రీకరించేందుకు మాజీ సియం జగన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అబద్దాలే వెల్లడిస్తున్నాయి. 2029 ఎన్నికల్లో చంద్రబాబు సింగిల్ డిజిట్ దాటకూడదన్నదే ఈసారి మన లక్ష్యం అని,ఆయనది విజన్ కాదు, మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళిక అని, ప్రజలను మోసం చేయడానికి తెచ్చేవాటిని -2047 అనరు. 420 అం టారని ,ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని,ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదని సియం చంద్రబాబుపై ఉక్రోషం వెళ్లగక్కారు మాజీ సియం జగన్ రెడ్డి. ఎన్నికల్లో మనం ప్రచారం చేసినప్పుడు, మన పార్టీ తరపున మేనిఫెస్టో విడుదల చేసినప్పుడు నేను చెప్పిన మాటలు అందరికీ తెలుసు అని, చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో హామీలు, మోసాలు గురించి నా దగ్గరకు వచ్చిన పార్టీ నాయకులు చాలా మంది చెప్పారు. అబద్దాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది నా నమ్మకమని, మనం ఇస్తున్న పథకాలు పూర్తిగా నిలిపివేశాడని, మరోవైపు ఆయన ఇస్తానన్న సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయని,అధికారంలోకొచ్చి ఆర్నెల్లు తిరక్కుం డానే ప్రజలపై విద్యుత్ చార్జీల రూపేణా రూ.15వేల కోట్ల భారాన్ని మోపే పాలన చంద్రబాబు తప్ప మరెవరూ చేయరు ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి మనం కలిసి నడవాలని, మనకు తప్పనిసరిగా టైమ్ వస్తుందని, ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది అని తన పార్టీ నాయకులకు సూక్తి ముక్తావళులు వినిపించి,వారికి మనోధైర్యం కల్పించే ప్రయత్నం చేశారు జగన్మోహన్ రెడ్డి.కానీ జగన్ పై వున్న 17 చార్జి షీట్లను పరిశీలిశిస్తే ఎవరు నిజమైన 420 నో తెలుస్తుంది. దొంగే దొంగా,దొంగా అని అరిచినట్లుంది. మొన్నటి ఎన్నికల్లో జగన్ పాపాలు గుర్తించిన ప్రజలు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీని తన్ని తరిమేసినా, తన పాతకాలూ మాతుకాల పట్ల పశ్చాత్తాప పడకుండా కూటమి ప్రభుత్వాన్నిఆడిపోసుకుంటున్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా పాతాళానికి తొక్కినా అబద్దాలతో రాజకీయంగా మళ్లీ ఊపిరి పోసుకోవడానికే ప్రయత్నం చేస్తున్నారు జగన్ రెడ్డి.

నీతి భాహ్యరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్మోహన్ రెడ్డి మాటలు మరోసారి వినడానికి,మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు.2019 లోను ఇంతే అబద్ధాలను పదేపదే వల్లెవేసి, అవే నిజాలుగా జనాన్ని నమ్మించి నింగిలోని చందమామను నేలకు దింపుతానన్న స్థాయిలో హామీలు ఇచ్చి గెలిచి జనం గొంతు కోశారు. నవరత్నాలు అంటూ అశేష జనావళిని నమ్మించి నిలువునా ముం చిన జగన్ రెడ్డికి ఉన్నట్టుండి ప్రజల పై ప్రేమ తన్నుకొచ్చేసి ఆస్కార్ లెవల్లో జీవించేస్తున్నారు. తనకి తాను అబద్ధమాడని నిజాయతీపరుడిగా, సత్యహరిశ్చంద్రుడి వారసుడిగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. తానెందుకు ఎలా ఓడిపోయానో తెలుసుకోకుండా, ఏమాత్రం ఆత్మ పరిశీలన చేసుకోకుండా,సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పంచిపెట్టినా ఎన్నికల్లో తనను ఎందుకు ఓడిం చారో తెలుసుకునే ప్రయత్నం చేయకుండా నేను అబద్ధం చెప్పను అని చెప్పుకోవడం ఆత్మవంచన కాదా? చంద్రబాబులా అబద్ధాలు చెబితే మరో పదిశాతం ఓట్లు వచ్చేవి, మనమే అధికారంలోకి వచ్చేవారమని చెబుతూ వైసిపి నాయకులను మభ్యపెడుతున్నారు.అధికారం కోసం అబద్దాలు చెప్పడం సరికాదని, తాను అబద్దాలు చెప్పక, వాస్తవాలు మాట్లాడటం వల్లే తాను ఓటమి చెందినట్లుగా చెప్పుకొంటున్నారు.ఓటమిపై పదేపదే ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నారు. అబద్ధాలే పునాదులుగా అధికారంలోకి వచ్చిన వ్యక్తి తాను అబద్ధాలే ఆడనని చెబుతుంటే వినడానికే రోతగా ఉంది. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువే అయివుండవచ్చును గానీ తమరి పాలనను ప్రజలు అంత తొందరగా ఎలా మరచిపోగలరు?మీరాక్షస పాలనను ఒక పీడ కలగా ప్రజలు గుర్తుపెట్టుకుంటూనే ఉంటారు.మద్యం నిషేదం అమ లుచేస్తేనే ఓట్లు అడుగుతానని, అమలు చేయకుండా ఓట్లడగనని, ప్రత్యేక హోదా, సిపీఎస్, పోలవరం, అమరావతి వంటి ఇలా అనేక విషయాల్లో మాటతప్పి, మడమతిప్పి సిగ్గూ, ఎగ్గూ లేకుండా 99శాతం అమలుచేశానని చెప్పడం ఆయన చెప్పినవి ఏవి అబద్దాలు కావు.తానేదో మాటపై నిలబడే వ్యక్తిగా తనని తాను పొగుడుకుంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.2029 ఎన్నికల్లో చంద్ర బాబు కి సింగిల్ డిజిట్ దాట కూడదన్నదే ఈసారి మన లక్ష్యం అని జగన్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం చూసి ఆ పార్టీ నాయకులు కూడా నవ్వుకుంటున్నారు. తననేదో ప్రజలు బాగా ఆరా ధిస్తున్నట్లు భ్రమల్లో విహరిస్తున్నారు. ఐదేళ్ల కళ్లు మూసుకోండి. మళ్లీ మనమే అధికారంలోకి రాబోతున్నామని కేఏ పాల్ ను మించిన హాస్యాన్ని పండిస్తున్నారు.ప్రతిపక్ష హోదా కూడా దక్కని విధంగా ఓడించి 11 సీట్లిచ్చి ఇంట్లో కూర్చోబెట్టి నా జగన్ రెడ్డిలో ఎలాంటి మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. కనీసం ఓటమిపై ఎలాంటి సమీక్షలు లేవు. ఆయన రోదనలు, వేదనలు హావభావాలు చూస్తుంటే జాలేస్తోంది. రాష్ట్రంకోసం తానేదో రక్తమాంసాలను దారబోసినట్లు, ప్రజ లను ఉద్ధరించినట్లు తెగ బాధపడిపోతున్నారు. తనను తానే పొగుడుకుంటూ ఆరునెలల్లో ఏదో జరిగిపోయి నట్లు చిత్రవిచిత్రమైన బావోద్వేగాలను రెచ్చగొడుతూ సమస్యలపై ఉద్యమబాట అంటూ జగన్ జనాన్ని మూగపావులుగా జమకట్టి జగన్నాటకాలు ఆడుతున్నారు జగన్ రెడ్డి. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఐదేళ్లలో 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల పై రూ 60 వేల కోట్ల భారం మోపిన జగన్ తాను పైసా పెంచలేదని, చంద్రబాబు సీఎం అయ్యాక మళ్లీ బాదుడే బాదుడు మొదలుపెట్టారని అబద్దాలకు తెగబడ్డాడు. సిగ్గు లేకుండా తన పాపాలను చంద్రబాబుకిచుట్టాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. మీరు చేసిన మంచి ఏమిటి ? చెత్త పన్ను,ఆర్టీసీ ఛార్జీలను, ఏటాఆస్తి పన్నులు పెంచి వాతలు పెట్టడటమా?ఉచిత ఇసుక విధానం రద్దు చెయ్యడం, ఇష్టాను సారం మద్యం ధరలు పెంచడమా? అవినీతితో రాష్ట్రాన్ని లూటీ చేయడమా మంచి పాలన అంటే? దౌర్జాన్యాలు, దోపిడీలు, అక్రమాలు,నిర్బంధాలు, దమన కాండలు, బెదిరించి ఆస్తులు గుంజుకోవడమా?ఐదేళ్ల పాలనలో చేయాల్సిన అరచకాలన్నీ చేసి, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి మేం మంచి చేశాం అని జగన్ పదేపదే వల్లెవేస్తున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఏదోఒక రూపంలో దోపిడీకి గురయ్యారనేది బహిరంగ రహస్యం. వివిధ వర్గాల ప్రజలపై పన్నులు, ఛార్జీల రూపంలో ఆయన వేసిన భారంతోపాటు. పథకాల కోతల ద్వారా వినియోగదారులపై పడిన భారం కలిపితే రూ.1.38 లక్షల కోట్లని సమాచారం. జగన్ పాలనలో అడుగడుగునా పేదల నడ్డివిరిచేశారు. జనకంటక జగన్రెడ్డిని ప్రజలు ఇప్పట్లో విశ్వసించరు.ఇప్పటికే సొంత పార్టీ వారే ఆయనను విశ్వసించడం లేదు. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు జగన్కు బైబై చెప్పడంతో ఆ పార్టీ ఖాళీ అవుతుందని.తన ఉనికిని కాపాడుకోవడం కోసమే ఉక్రోషంతో కూటమి ప్రభుత్వం పై కాలకూట విషం చిమ్ముతున్నారు.

# భూభారతి.. రైతుకు పట్టాలి హారతి

■ ధరణి వచ్చిన తర్వాత ఉన్న సమస్యలకు కొత్త సమస్యలు ■ రైతు భూమికి పక్కా హక్కులు కల్పించినప్పుడే ఫలితం ■ ప్రతి రైతు భూమిని ఆన్ లైన్ లో పొందుపర్చాలి ■ అసంఖ్యాక సమస్యలకు ఏకైక పరిష్కారం ఇదే నన్సిందేటం సరికాదు ■ కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు తప్పించాలి

-వామన్ మామిళ్ల,
9908556358

ఉమ్మడి రాష్ట్రంలోనే భూ సమస్యలతో రైతులు అనేక అవస్థలు పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక భూముల సమస్యలకు పరిష్కారం చూపుతామని అప్పటి ప్రభుత్వం చెప్పడంతోపాటు భూ సర్వే చేపట్టింది. అంతేనా.. అన్ని సమస్యలకు ధరణి ఓ చక్కని పరిష్కారమని చెప్పింది. కానీ.. ధరణి వచ్చిన తర్వాత ఉన్న సమస్యలకు కొత్త సమస్యలు తోడయ్యాయి. దీంతో రైతుల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్టయింది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో పడేస్తున్నామని, ఆర్ఆర్ చట్టం తీసుకొస్తున్నామని అసెంబ్లీలో ప్రకటించింది. అన్నట్లే ఇటీవల అసెంబ్లీలో భూ భారతి పేరిట ఆర్వోఆర్-2024 చట్టాన్ని ఆమో దించింది. ఇంకేం ధరణి దరిద్రం పోయిందని, భూభారతి తమకు హారతి పడుతుందని రైతులు సంబరపడుతున్నారు. అయితే కొత్త ఆర్ఓఆర్ చట్టం రైతులకు చుట్టంలా మారి.. ప్రతి సమస్యకు పరిష్కా రం చూపాల్సిన అవసరం ఉంది. ఏ సమస్యా పరిష్కారం కాలేదనడానికి లేకుండా.. ప్రతి రైతు భూమికి పక్కా హక్కులు కల్పించినప్పుడే ధరణి దరిద్రం పోయినట్లని రైతులు భావిస్తున్నారు.

**ధరణితో చిక్కులే ఎక్కువ :** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాష్ట్రంలో భూముల వివరాలు పక్కాగా ఉండ లని, ప్రతి రైతు భూమిని ఆన్ లైన్ లో పొందుపర్చాలని, ప్రతి రైతు భూమికి హక్కులు కల్పిస్తామని చెప్పింది. దీంతో రైతులంతా సం బరపడ్డారు. అదే సమయంలో భూ సర్వే పేరిట ప్రతి మండలం, ప్రతి గ్రామంలో సర్వే చేశారు. పరిష్కారానికి నోచని, అపరిష్కృతంగా ఉన్న భూములకూ పట్టాలు కల్పిస్తారని రైతులు ఎంతో సంతోషించారు. కానీ పరిస్థితిలో ఏం మార్పు కనిపించలేదు. గతంలో ఉన్న పట్టా పాసుపుస్తకాల ఆధారంగానే కొత్త పాసుపుస్త కాలు జారీ చేశారు. అసంఖ్యాక సమస్యలకు ఏకైక పరిష్కారం ధరణి అని గొప్పలు చెప్పారు. మ్యూటేషన్లతోపాటు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయొచ్చని ప్రభుత్వం చెప్పింది. కానీ రాతపూర్వక రికార్డులంటూ ఏమీ లేకుండా పోయాయి. అంతా ఆన్ లైన్ చేయడంతో కనీసం పేరుమార్పు, ఇతర వివరాలకు కూడా రైతులు నోచుకోలేకపోయారు. ఆన్‌లైన్‌లో సమాచారం ఉన్నవాడిదే భూమి అన్నట్లు తయారైంది. కాస్తు కాలం లేకపోవడంతో కాస్తులో ఉన్న వారు ఫలాలు అందుకోలేక పోయారు. అసలు కాస్తు చేసే రైతునే పట్టించుకోలేదు. ఇక గతంలో పరిష్కారంలో ఉన్న భూములనే ఆన్ లైన్ చేశారే తప్ప.. సమస్యల పరి ష్కారానికి మార్గం చూపించలేదు. భూ సర్వేలో వెలుగు చూసిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భావించినా.. ఆశలు అడియాస లయ్యాయి. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న సమస్యలు అన్నీ ఇన్ని కావు. చిన్న చిన్న సమస్యలకు కూడా ఆన్ లైన్ లో పరిష్కారం లభించలేదు. తహ సీల్దార్లు కూడా పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదు. ప్రతి సమస్యను పై అధికారులకే విన్న వించుకోవాలని చెప్పడంతో రైతులు తిరిగి తిరిగి విసిగి వేసారిపోయారు. భూమి సమస్యలపై సాక్షాత్తు అప్పటి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం సమస్యలు ఎదుర్కొన్నా.. పరిష్కారం కాలేదంటే ధరణితో పడ్డ బాధలెలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చిన్న చిన్న సమస్యలకు కూడా ఆన్‌లైన్‌లో ఆప్షన్లు లేకపోవడంతో ఐదేండ్లుగా రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొట్టారు. పాసుపుస్తకం తప్ప పహానీ పొందలేకపోయారు. ఇక నిషేధిత జాబితా 22(ఏ)లో ఉన్న భూ ములకు పరిష్కారమే చూపలేదు. దీంతో రైతులు హక్కులకు నోచకుండాపోయారు. భూదాన్, పోరంబోకు, సీలింగ్ భూములకు రైతులు హక్కులు పొందలేకపోయారు. గతంలో జాగీర్దార్ల ద్వారా పొందిన భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఇప్పటికీ హక్కులు లేకుండాపోయాయి. సాదాబైనామా ద్వారా, పార్ట్ బీలో ఉన్న వాటికి ఇంకా పరిష్కారం లభించలేదు. వీటికి పరిష్కారం గ్రామస్థాయిలోనే లభిస్తుంది. అటువంటి వాటిని ప్రభుత్వం పరిష్కరించి రైతులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉంది.



**ఆలోచనల్లోనే కాదు.. ఆచరణలోనూ చూపించాలి..:** భూ భారతి పేరిట ఆర్ ఓఆర్ చట్టం-2024ను తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. గతంలో ధరణి తీసుకొచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని కొత్త సమస్యలు సృష్టించింది. ఎటువంటి రూల్స్ ఫ్రేమ్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటి ప్రభుత్వం అలా కాకుండా కొత్తవి, పాతవి అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలి. అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యలను సత్వరం సాల్వ్ చేయాలి. అందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలో సగం సమస్యలు పరిష్కరించేలా, మిగతావి రెవెన్యూ అధికారులు పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తే మరీ బాగుంటుందని రైతుల అభిప్రాయం. గతంలో ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసింది. దాన్ని పునరుద్ధరించడం ద్వారా రెవెన్యూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అలాగే రెవెన్యూ అధికారులు రైతులను తిప్పించుకోకుండా, అవినీతికి పాల్పడకుండా చూసేందుకు గ్రామస్థాయిలో అధికారులతో కమిటీలు వేసి ఉన్న సమస్యలు తెలుసుకునేలా అవకాశాలు కల్పించాలి. అప్పుడే కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు జవసత్వాలు అందించడంతోపాటు రైతు సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా భూభారతి.. రైతులకు హారతి పడుతుంది. అప్పుడే రైతుల మోముల్లో సంతోషం వెల్లివిరుస్తుంది.

## అంబేడ్కర్‌ను పార్టీలు గౌరవించడం ఎలా?

బాబాసాహెబ్ అంబేడ్కర్ ను అవమానించిందని మీరంటే మీరంటూ వైరిపక్షాలు జాతీయ స్థాయిలో తలపడుతున్నాయి. ఎన్నడూ లేనిది పార్లమెంటు ప్రాంగణంలో సభ్యుల మధ్య తోపులాట జరగడం, ఇద్దరు గాయపడడం, పోలీసు కేసులు నమోదు కావడం జరిగాయి. అన్ని రాజకీయ పార్టీలూ ఆ మహనీయుడిని ఓన్ చేసుకుని, ఎదుటి వారి పట్ల అసహనం చూపించడం వారి అవ్యాజ్య ప్రేమకు చిహ్నంగా భావిస్తాను.అయితే ఆయన్ని ఈ క్రింది విధానాల ద్వారా గౌరవించ వచ్చని సూచన.పాలక పక్షమైతే అమలు చెయ్యడం ద్వారా,ప్రతి పక్షమైతే అమలు చేయమని పోరాడడం ద్వారా:

1.అన్ని ఊళ్లలో గ్రంథాలయాలు నెలకొల్పాలి. అధ్యయనం ఎంత అవసరమో ఆయన చెప్పినందుకు.
2.ఉచితమైన,నాణ్యమైన విద్య అందరికీ అందించాలి.విద్య ఒక్కటే అసలైన ఆయుధమని అన్నందుకు.
3. బ్యాక్ లాగ్ పోస్టులు అన్నీ భర్తీ చెయ్యాలి.కోట్లాది మంది అర్హులైన నిరుద్యోగులు ఉన్నప్పుడు, లక్షలాది ఉద్యోగాలు భర్తీ కాకపోవడం నేరం.
4.ఆహార భద్రత అందరికీ అందించాలి.దేశంలో సరిపడా ఆహారం ఉన్నా కాలే కడుపులు గణనీయంగా ఉండడం సిగ్గుచేటు.పిల్లల ఎదుగుదల లోపాలు దేశంలో ఎక్కువే.
5.సంపద పంపిణీ లో న్యాయం ఉండాలి.ఆదాయం,సంపద అతి తక్కువ మంది చేతిలో పడి,అత్యధిక శాతం మంది పేదరికంలో మగ్గుతున్నారు.ప్రజానీకం ఆత్మగౌరవం తో ఆర్థికంగా బలపడేలా విధానాలు ఉండాలి.
6.చట్టం ముందు అందరూ సమానులే అన్నది పాటించాలి.తప్పు చేసింది తమ వాడైనా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.ముఖ్యంగా మహిళలు, అణగారిన వర్గాల హక్కులు కాపాడే విషయంలో.
7.స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం తోనే సామాజిక న్యాయం.కుల రహిత సమాజం కల సాకారమయ్యే రోజు కనుచూపు మేరలో లేదు.కులాలు, మతాల మధ్య దూరాలు పెరగకుండా, సాన్నిహిత్యం పెరిగేలా చూడాలి.
8.న్యాయ వ్యవస్థ లో అందరికీ ప్రాతినిధ్యం ఉండేలా న్యాయ సంస్కరణలు,రాజకీయ స్వాతంత్ర్యం పట్టాలు తప్పకుండా చూసే ఎన్నికల సంస్కరణలు, అత్యధిక శాతం ప్రజలు తమ కాళ్లపై తాము నిలబడే లాగా ఆర్థిక విధానాల కల్పన చేయాలి.

ప్రస్తుతానికి భిన్నాభిప్రాయాలు వుండక్కర్లేని, ఈ ఎనిమిది విషయాలపై రాజకీయ పార్టీలు చిత్త శుద్ధి చూపిస్తే అది అంబేడ్కర్ మార్గం అవుతుంది.ఆయన పై గౌరవం చూపడమే కాకుండా సమాజానికి మేలు చేస్తుంది.‘ అధ్యయనం,ఆత్మగౌరవం,శీలం..ఈ మూడు నాకు ముఖ్యం’ అన్నారాయన.శీలం ఉంటేనే మిగతా రెండూ సాధ్యమయ్యేవి.వ్యక్తి కైనా,వ్యవస్థ కైనా.

**డా.డి.వి.జి. శంకరరావు, 9440836931.**

## పుతిన్ మదిలో ఏముందో!

ఉక్రెన్ ను రోజు, రోజుకు చావు దెబ్బ తీసున్న పుతిన్ యుద్ధం ఆఖరి దశకు వచ్చాం. ఉక్రెన్ లోని కీలక భూభాగాలు మా అధీనంలోకి వచ్చాయి. ఇక కొద్ది రోజులలో యుద్ధం సమాప్తి అవుతుందని, అయితే జెలెన్ స్కి తో చర్చించే ప్రసక్తే లేదని, ఆ దేశ పార్లమెంట్‌తో యుద్ధంపై ఓ కీలక ప్రకటన చేస్తామని, వీలైతే ఆ దేశ పార్లమెంట్ తోనే చర్చిస్తామని పుతిన్ చెప్పడం, అసలు ఆయన మనసులో ఏముందో అ ర్థం కావడం లేదు. యుద్ధాన్ని మరో కోణంలోకి తీసుకు వెళ్ళి ఆ దేశాన్ని, పౌరు లను అస్థిర పరచింది ఆయనే కాబట్టి జెలెన్ స్కి తో యుద్ధం గురించి మాట్లాడే ప్రసక్తే లేదని, జెలెన్ స్కి ని తాము చట్ట బద్ధ అధ్యక్షుడిగా గుర్తించడం లేదని పుతిన్ నర్మ గర్భంగా వ్యాఖ్యనించారు. ఉక్రెన్‌లో అధ్యక్ష ఎన్నికలు వాయిదా పడ్డా యని, ఈలోపు ఎలాంటి ముదస్తు షరతులు లేకుండా యుద్ధం ముగించాలని పుతిన్ చెప్పడం గమనార్హం. అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక కావడం మాకు ఆశ్చర్యం కలిగించలేదని, అయనతో మాట్లాడక చాలా కాలం అయిం దని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏ షరతులు లేకుండా యుద్ధం ఎలా ముగిస్తోడో, లేక ట్రంప్ తో ఏమైనా లోపా యకార ఒప్పొందం రహస్యంగా చేసుకు న్నాడా!అనే సం దేహం వస్తోంది. లేకపోతే అంత త్వరగా యుద్ధం ముగి స్తాం అని ఏ విధంగా చెప్పగలడు? లేక నూ తన సం వత్సరం లో ఏమైనా ఇక యుద్దాలకు దూరం, శాంతి బాట పట్టాలి. వివిధ దేశాలతో సహకార ధోరణి అవలంభిం చాలని అనుకుంటున్నాడు ఏమో!ఆయన పద్ధతి అంతు పట్ట దం లేదు.ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు బైడెన్ తో సరిపోలేదా! బైడెన్, ఉక్రైన్‌కు ఆర్థిక సహాయం చేస్తున్నాడు అనేది బహిరం గ రహస్యం.అదే ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఉక్రెన్ కు ఏ సైనిక సహాయం, ఆర్థిక సహాయం చేయం, యుద్ధాన్ని ఆపుతాం అనే చర్చలు పుతిన్, ట్రంప్ మధ్య జరిగాయా!అనే అనుమానం కూడా వస్తోంది. ఏది ఏమైనా అటు రష్యా, ఇటు ఉక్రైన్ తీవ్రంగా నష్టపోయాయి అనేది వాస్తవం. రష్యా కంటే ఉక్రైన్ కు భారీ నష్టం సంభవించి ఉండవచ్చు. రష్యా అభివృద్ధి చెందిన దేశం కనుక కోలుకుం టుంది. మౌలిక వనరులు, వివిధ నిర్మాణాలు పునర్నిర్మించు కుంటుంది. ఆదేశ వైద్య రంగం కూడా కొత్త పుంతలు తొక్కుతోంది. ఇటీవలే క్యాన్సర్ కు ‘టీ ‘కా కూడా కనిపెట్టి, వైద్య చరిత్రలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. మరియు భారత్ తో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆదేశ ప్రధాని మోదీ తనకు మంచి మిత్రుడని చెప్పడం, ట్రంప్ కూడా మోదీ తనకు మంచి నేస్తం అని చెప్పడం జెలెన్ స్కి ని ఆలోచనలో పడేసినట్లు అయింది.అమెరికా, రష్యా, భారత్ మధ్యలో జెలెన్ స్కి ఉన్నాడు. కనుక ఉక్రైన్ కు ఏ సహాయం అందకపోవచ్చు. ఇదే సందర్భంలో భారత్, ఉక్రైన్ కు రాజీ ఫార్ములా చెప్పవచ్చు, రష్యా, అమెరికా ఒకటి కావొచ్చు. కనుక యుద్ధం ముగుస్తుంది. అదే పుతిన్ ఆలోచనగా ఉన్నట్లు ఉంది.

**... కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**

## హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయవద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించినది. వీటిని రద్దు చేయటం వల్ల అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పోరేట్ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బాగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వాటిని రద్దు చేయకుండా జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి ఇంటర్ విద్య బలోపేతం చేయాలి. గత ప్రభుత్వం 2022 సంవత్సరంలో జీవోనెంబర్ 124 ప్రకారం రాష్ట్రంలో 292 హైస్కూళ్లలో హైస్కూల్ ప్లస్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. అప్పుడు ప్రభుత్వం ఉపాధ్యాయ సిబ్బందిని నియమించకుండానే ఒక విద్యాసంవత్సరము పూర్తి చేసింది. తర్వాత 2023 మే నెలలో 1752 మంది ఉపాధ్యాయులను ఇంటర్మీడియట్ బోధన కొరకు నియమించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం హైస్కూల్ ప్లస్ వ్యవస్థను రద్దు చేయాలని నిర్ణయించినట్లుగా వార్తా పత్రికలు, వివిధ మీడియాలలో ప్రచురితమైనది. ఉపాధ్యాయులు గత రెండు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన బాలబాలికల ఇళ్లకు వెళ్లి హై స్కూల్ ప్లస్ ఉచిత బాలికల ఇంటర్ కాలేజీలను గురించి వివరించి వారిని ఇంటర్లో చేరేందుకు కృషి చేయుట జరుగుతున్నది. స్థానికంగా ఎటువంటి ఫీజులు లేకుండానే హైస్కూల్ ప్లస్‌లో బాలికలు చేరి ఎంతో ప్రయోజనం పొందు తున్నారు. పేదరికం కారణంగా ఇంటర్మీడియట్ కు దూరమయ్యే బాలికలకు హైస్కూల్ ప్లస్ వ్యవస్థ విద్యను కొనసాగించడానికి తోడ్పడుతున్నది. హై స్కూల్ ప్లస్ వ్యవస్థను రద్దు చేస్తే పేద గ్రామీణ బడుగు బలహీన వర్గాల బాలికలు డ్రాప్‌అవుట్స్ గా మారి విద్యకు దూరమవుతారు. కావున ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహించుటకు, వారికి అందుబాటులో ఉన్న ప్రస్తుత హై స్కూల్ ప్లస్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలగా మార్పుచేసి వాటిని కొనసాగించడం చేయాలి. హైస్కూల్ ప్లస్ నందు ప్రస్తుతం పనిచేస్తున్న పీజీటీలకు జూనియర్ లెక్చరర్లుగా నామకరణం చేసి క్రమబద్ధీకరించవలసి ఉంది. హైస్కూల్ ప్లస్ కు అవసరమైన సైన్సు ల్యాబ్, మరియు మౌళిక వసతులు కల్పించాలి. రాష్ట్రంలో హై స్కూల్ ప్లస్ వ్యవస్థను కొనసాగిస్తూ, మరింత బలోపేతం చేసి పేద బాలికల విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

**– వాసిలి సురేష్, 9494615360**


# పూజా ఖేడ్కర్‌కు ముందస్తు బెయిల్ నిరాకరణ



న్యూఢిల్లీ: మాజీ ఐఏఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్ ను కేంద్రం ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. కాగా ఆమెకు మరో షాక్ తగిలింది. ఆమెపై నమోదైన ఫోర్జరీ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఖేడ్కర్ దాఖలు చేసిన పిటిషన్ను సోమవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పూజా ఖేడ్కర్ ముందస్తు బెయిల్ను తిరస్కరిస్తూ.. ఆమెను అరెస్టు చేయకుండా ఆగస్టులో ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఖేడ్కర్ నకిలీ పత్రాలను ఉపయోగించి ఐఏఎస్ క్లియర్ చేసినట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని.. సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించిన రిజర్వేషన్లకు ఆమె అర్హురాలు కాదని న్యాయస్థానం పేర్కొంది. ఖేడ్కర్ తన చర్యలతో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షల్లో ఒకటైన యూపీఎస్సీ వ్యవస్థనే తారుమారు చేయడానికి ప్రయత్నించారని..ఇప్పుడు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తును సైతం ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ కేసులో దర్యాప్తు పరిధిని విస్తృతం చేయాలని.. న్యాయబద్ధంగా విచారణ జరపాలని దర్యాప్తు సంస్థను ఆదేశించింది.

పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్పై అధికార దుర్వినియోగంతో పాటు యూపీఎస్సీలో తప్పుడు అఫిడవిట్ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ.. ఆమెను ముస్సోరిలోని లాల్బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యూపీఎస్సీ దానిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదు చేయడంతో పాటు అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏ పత్రాలను ఫోర్జరీ చేయలేదని తెలిపారు. యూపీఎస్సీకి తనపై అనర్హత వేటువేసే అధికారం లేదని వాదించారు. ఈ క్రమంలోనే తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వేసిన పిటిషన్ను కోర్టు కొట్టివేసింది.

# రోజ్‌గార్ మేళాతో దేశాభివృద్ధి



## 71 వేల మంది యువతకు జాబ్ లెటర్లు పంపిణీ

- యువత ఉద్యోగాలు పొందేందుకు ప్రధాని విజయ మంత్రం
- వర్చువల్‌గా ప్రసంగించి అభినందనలు తెల్పిన మోడీ
- యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకుంటాం
- మీ కోసమే రాత్రికి రాత్రే కువైట్ నుంచి వచ్చానని ప్రకటన

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్మెంట్ లెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు.

**ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే...**

రోజ్గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికి 71,000 మందికి పైగా యువతకు అపాయింట్మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే వుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు.

యువతను కేంద్రంగా చేసుకుని పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు.

**స్టార్టప్ వ్యవస్థలో.. :** అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు.

**ప్రతి రంగంలో కూడా.. :** భారతదేశం మొబైల్ తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించిందని ప్రధాన మంత్రి అన్నారు. నేడు, పునరుత్పాదక ఇంధనం నుంచి సేంద్రీయ వ్యవసాయం వరకు, అంతరిక్ష రంగం నుంచి రక్షణ వరకు, పర్యాటకం నుంచి వెల్నెస్ వరకు, దేశం ప్రతి రంగంలో కొత్త శిఖరాలను చేరుకుంటోందని మోదీ వెల్లడించారు. ఈ క్రమంలో దేశ నిర్మాణం, స్వయం సాధికారతలో యువత భాగస్వామ్యానికి అర్థవంతమైన అవకాశాలను అందించే దిశగా ఉపాధి మేళా ఒక ముందడుగు అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# నో డిటెన్షన్ విధానం రద్దు

- పాఠశాల విద్య పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- 5, 8 తరగతులు ఉత్తీర్ణత సాధించకుంటే రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష
- అందులోనూ ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో చదవాల్సిందే.
- 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకూ వర్తింపు



డిల్లీ: పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని (– ) రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం–2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు (తెలుగు రాష్ట్రాలు మినహా), రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది.

గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ–ఎగ్జామ్లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు, ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం (వార్షిక పరీక్షల్లో ఫెయిలైతే తిరిగి అదే తరగతిలో చదివేలా చేయడం)పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రల విషయానికొస్తే.. ఇక్కడ నో డిటెన్షన్ విధానం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా ద్రవ్యోల్బణం దూసుకెళ్తోంది

**కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎద్దేవా**



న్యూఢిల్లీ : దేశంలో నిత్యావసరాల ధరలు భారీ స్థాయిలో పెరుగుతున్నాయని.. ఇందుకు మోదీ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ఆరోపించింది. మోదీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ ఇంకా రాలేదు కానీ.., ద్రవ్యోల్బణం మాత్రం ఆ రైలుకన్నా వేగంగా దూసుకెళ్తోందని విమర్శించింది. దీంతో సామాన్యుడి వెన్ను విరుగుతోందని.. ఈ విషయంపై ప్రజలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేసింది.

మోదీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ ఇంకా రాలేదు కానీ.., ద్రవ్యోల్బణం మాత్రం ఆ రైలుకన్నా వేగంగా దూసుకెళ్తోంది. గత పదిన్నరేళ్లలో ద్రవ్యోల్బణం రెండు–మూడు రెట్లు పెరిగింది. కూరగాయలు, వంట నూనె, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. మోదీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటీ ఖరీదై పోతోంది. టమాటాల నుంచి ఆలుగడ్డల వరకు, నూనెలు, పాలు.. సామాన్యులకు దూరమవుతున్నాయి అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.

వారానికి 4 రోజుల పనే..: నారాయణమూర్తి 70 పని గంటలకు ఎంపీ కౌంటర్

మీరు వాగ్దానం చేసిన మంచి రోజులంటే ఇవేనా? అని ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆయన.. ప్రజలు సమాధానం కోరుకుంటున్నారని అన్నారు. అంతేకాని వాక్చాతుర్యం కాదన్నారు. నిత్యావసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నట్లు మీడియాలో వచ్చిన కథనాలను షేర్ చేసిన జైరాం రమేశ్.. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

# పనామా కెనాల్‌ను ఆక్రమిస్తాం

- అది మాజాతీయ ఆస్తి. జాతీయ, ఆర్థిక భద్రతకు అత్యంత కీలకం
- కాబోయే అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి ముందే రకరకాల ప్రకటనలు
- ట్రంప్ మార్క్ గిల్లికజ్జాలు
- మిత్రదేశాలనూ భయపెట్టేలా చేష్టలు
- ఇప్పటికే కెనడా.. మెక్సికోలపై కవ్వింపులు
- తాజాగా పనామా, డెన్మార్క్ వంతు

వాషింగ్టన్ : ట్రంప్ లాంటి మిత్రుడుంటే.. ఇక కొత్తగా శత్రువులెందుకు..? కొన్నేళ్ల క్రితం ఐరోపా సమాఖ్య మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ టస్క్ చేసిన వ్యాఖ్య ఇది. తాజాగా దీనిని నిజం చేసే పనిలో ట్రంప్ నిమగ్నమైనట్లు ఉంది. ప్రమాణస్వీకారం పూర్తికాకుండానే చుట్టుపక్కల దేశాలు.. మిత్రులతో గిల్లికజ్జాలు మొదలుపెట్టారు. ఆయా భూభాగాలను అమెరికాలో కలపాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కెనడా.. మెక్సికోను కవ్వించిన ఆయన.. తాజాగా పనామా.. డెన్మార్క్ను గిల్లారు.

ట్రంప్ ఇప్పుడు అమెరికా విస్తీర్ణం పెంచడంపై దృష్టిపెట్టినట్టున్నారు. దీంతో చుట్టుపక్కల దేశాలు ఆయన పేరు చెబితేనే బెంబేలెత్తిపోతున్నాయి. తాజాగా పనామా కెనాల్ను ఆక్రమిస్తామంటూ హెచ్చరించడంతో.. ఇప్పుడు ఆ దేశాధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తీవ్రంగా స్పందించారు. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకొంటామని ఆయన తేల్చిచెప్పారు.

కీలకమైన పనామా కాల్వలో ప్రతి చదరపు మీటరు తమ దేశానికే చెందుతుందని తేల్చిచెప్పారు. ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా ఆయన ఎక్స్లో ఈమేరకు వీడియో సందేశాన్ని పోస్టు చేశారు. తాము కాల్వలో ప్రయాణించే నౌకల నుంచి ఖర్చులకు అనుగుణంగా ఫీజులు వసూలుచేస్తామని, దీనిని నిపుణుల కమిటీ నిర్ణయిస్తుందని చెప్పారు. సప్లై–డిమాండ్ ఆధారంగా ఇది ఉంటుందన్నారు. అంతేగానీ, అడ్డగోలుగా టారిఫ్లు విధించబోమన్నారు. పనామా వాసులకు వివిధ అంశాలపై వేర్వేరు దృక్కోణాలు ఉండొచ్చు.. కానీ, అదే కెనాల్, సార్వభౌమత్వం విషయానికి వస్తే మాత్రం దేశం మొత్తం ఏకం అవుతుంది అని జోస్ పేర్కొన్నారు.

**మళ్లీ కవ్విస్తూ పోస్టు..:** వివాదానికి అగ్గిరాజేస్తూ ట్రంప్ ఆదివారం ట్రూత్ సోషల్లో తొలుత ఓ పోస్టు పెట్టారు. పనామా కెనాల్ అమెరికాకు కీలకమైన జాతీయ ఆస్తి. జాతీయ, ఆర్థిక భద్రతకు అత్యంత కీలకం. ఉదారంగా ఇచ్చిన విరాళం విషయంలో నైతిక, చట్టపరమైన సూత్రాలు పాటించకపోతే.. పనామా కాల్వను మాకు తిరిగి ఇచ్చేయాలి. ఈమేరకు అధికారులకు సూచించండి అని పేర్కొనడం సంచలనం సృష్టించింది. తాజాగా పనామా అధ్యక్షుడు జోస్ స్పందనకు ప్రతిస్పందనతో ట్రంప్ మరోసారి కవ్వించారు. ఆయన ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే.. ట్రంప్ తన దీనిపై మరో పోస్టు చేశారు. పనామా కాల్వలో అమెరికా పతాకం ఉన్నట్లున్న ఫొటోను పెట్టి.. యునైటెడ్ స్టేట్స్ కెనాల్కు స్వాగతం అని క్యాప్షన్ జత చేయడంతో వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లైంది.నౌకాయాన భారం తగ్గిస్తూ.. అట్లాంటిక్–పసిఫిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా భారీ వ్యయప్రయాసలతో పనామా కాల్వను 1914లో నిర్మించింది. దీనిని తొలుత అమెరికానే నిర్వహించింది. కానీ, పనామా దేశంలో దీనిపై తీవ్ర అసంతృప్తితో ఘర్షణలు చెలరేగడంతో.. 1977లో నాటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఈ కాల్వను ఆ దేశానికి అప్పజెబుతూ ఒప్పందం చేసుకొన్నారు. ఈ కాల్వ తటస్థంగా ఉండి తీరాలని అమెరికా షరతు విధించింది. ఇక్కడ ఎటువంటి ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత పనామా ప్రభుత్వం కూడా ఈ కాల్వ అభివృద్ధికి భారీ మొత్తంలోనే ఖర్చు చేసింది.

**51వ రాష్ట్రం కెనడా అంటూ..:** వాణిజ్య లోటు భర్తీ కోసం పొరుగుదేశాలపై భారీగా టారిఫ్లు విధిస్తామంటూ ప్రకటించిన ట్రంప్.. ఒక దశలో కెనడా, మెక్సికోను తమ దేశంలో రాష్ట్రాలుగా చేరుస్తామని ఎద్దేవా చేశారు. ఇక జస్టిన్ ట్రూడో విషయంలో మరో అడుగు ముందుకువేసి అమెరికా 51వ రాష్ట్రం కెనడా గవర్నర్ ట్రూడో అని సంబోధిస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కెనడాకు 100 బిలియన్ డాలర్లు, మెక్సికోకు 300 బిలియన్ డాలర్లు రాయితీలు ఇస్తున్నామని ఆరోపించారు.



**గ్రీన్ ల్యాండ్ అమ్ముతారా.. పాత పాట పాడిన ట్రంప్..**

మరోవైపు డెన్మార్క్ అధీనంలోని గ్రీన్ల్యాండ్ను కొనుగోలు చేస్తానని ట్రంప్ ఆదివారం మరో బాంబు పేల్చారు. ఆయన 2016లో అధ్యక్షుడిగా ఉన్న వేళ కూడా ఈ ప్రతిపాదన తెర పైకి రాగా.. నాడు డెన్మార్క్ తిరస్కరించింది. తాజాగా ఆ దేశానికి అమెరికా రాయబారిగా కెన్ హొవెరీని నియమించిన వేళ.. ట్రంప్ తన మనసులో మాటను బయటపెట్టారు.

జాతీయ భద్రత, ప్రపంచంలో స్వేచ్ఛను కాపాడటానికి గ్రీన్ల్యాండ్పై యాజమాన్యం ఉండటం చాలా కీలకమని అమెరికా భావిస్తోంది అని ట్రూత్లో పోస్టు చేశారు. అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా కెన్ అద్భుతంగా పనిచేయనున్నారని అన్నారు.

ఖనిజాలు నిక్షిప్తమైన ప్రాంతంగా గ్రీన్ల్యాండ్కు పేరుంది. ప్రపంచంలోని 13శాతం చమురు.. 30 శాతం గుర్తించని గ్యాస్ నిల్వలున్నట్లు భావిస్తున్న ఆర్కిటిక్లో ఇది భాగం. అతితక్కువ జనావాసం ఉన్న ఈ ప్రాంతంలో ట్రంప్ రియల్ ఎస్టేట్ వెంచర్లు చేపట్టాలని భావించినట్లు కూడా చెబుతుంటారు. 21 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంతంలో కేవలం 56,500 మంది మాత్రమే జీవిస్తున్నారు. 75శాతం భూభాగం ఎప్పుడూ మంచు కిందే ఉంటుంది.

# షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు బంగ్లా లేఖ
- న్యాయ ప్రక్రియలో విచారించేందుకు సహకరించండి



ఢాకా: మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ కోరింది. ఇందుకోసం భారత్ను దౌత్యమార్గంలో సంప్రదించినట్లు తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది. న్యాయ ప్రక్రియలో భాగంగా విచారించేందుకు ఆమెను తిరిగి తీసుకురావాలని బంగ్లాదేశ్ కోరుకుంటుందని, ఇదే విషయంపై భారత ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాశామని విదేశీ వ్యవహారాల సలహాదారుడు తౌహిద్ హొస్సేన్ పేర్కొన్నారు.మరోవైపు బంగ్లా హోంశాఖ కూడా హసీనాను రప్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని విదేశాంగ శాఖకు లేఖ రాశామని, ఆ ప్రక్రియ కొనసాగుతోందని హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ వెల్లడించారు. వ్యక్తుల అప్పగింతకు సంబంధించి భారత్–బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం ఉందని, దీని ప్రకారం హసీనాను స్వదేశానికి తిరిగి తీసుకురావచ్చని చెప్పారు.బంగ్లాదేశ్లో చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# ప్రియాంకా గాంధీపై కోర్టుకు నవ్య హరిదాస్



వాయనాడ్ : ప్రియాంకా గాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ బీజేపి అభ్యర్థి పిటిషన్.. స్పందించిన కాంగ్రెస్ కేరళలోని వయనాడ్లో ఇటీవల జరిగిన లోక్ సభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకా గాంధీ 5 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ప్రియాంకా గాంధీ అఫిడవిట్ లో అన్ని వివరాలు పూర్తిగా పొందుపర్చనందున ఆమె ఎన్నిక చెల్లదంటూ ప్రియాంక చేతిలో ఓటమిపాలైన బీజేపి అభ్యర్థి నవ్య హరిదాస్ కేరళ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నవ్య హరిదాస్ పిటిషన్ పై తాజాగా కాంగ్రెస్ నేతలు స్పందించారు. నవ్య పిటిషన్ ను కేవలం చీప్ పబ్లిసిటీ స్టంట్ గా రాజ్యసభ ఎంపీ ప్రమోద్ తివారీ అభివర్ణించారు. నవ్య పిటిషన్ ను కొట్టేయడమే కాదు... ఇలాంటి పిటిషన్ తో కోర్టు సమయం వృధా చేశారని కోర్టు జరిమానా కూడా విధిస్తుందని అన్నారు. మరో నేత మాణికం ఠాగూర్ మాట్లాడుతూ... బీజేపికి పిటిషన్ వేసే హక్కు ఉంది కానీ సత్యం మాత్రం తమ వైపే ఉందన్నారు.

# కూటమి బాధ్యతల నుంచి కాంగ్రెస్ తప్పుకోవాలి

- ఇండియా కూటమిలోని ఇంకో పార్టీ ఆ బాధ్యతలు తీసుకోవాలి
- మమతా బెనర్జీతో సహా పలువురికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉంది
- మణిశంకర్ అయ్యర్ వివాదాస్పద వ్యాఖ్యలు




డిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి ఆ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి అధ్యక్షత వహించే బాధ్యతను వదులుకునేందుకు హస్తం పార్టీ సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా స్పందించారు.

ఇండియా కూటమికి మరేదైనా పార్టీ నాయకత్వం వహించగలదా..? అని అడిగిన ప్రశ్నకు మణిశంకర్ అయ్యర్ స్పందిస్తూ.. ఇది అసలు సంబంధిత ప్రశ్నగానే భావించడం లేదు. కాని, కాంగ్రెస్ పార్టీ ఇండియా బ్లాక్ నాయకత్వాన్ని వదులుకునేందుకు సిద్ధంగా ఉండాలి. కూటమిలోని ఇంకో పార్టీ ఆ బాధ్యతలు తీసుకోవాలి. భాగస్వాములుగా ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీతో సహా ఇతర పార్టీల్లోని వారికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉంది అని అభిప్రాయం వ్యక్తంచేశారు.

అయితే.. అధ్యక్ష స్థానంలో ఎవరు ఉన్నారనేది అంతగా పట్టించుకోను. ఎందుకంటే కూటమిలో కాంగ్రెస్ స్థానం ఎప్పటికీ ప్రధానమైందే. అధ్యక్షుడిగా కంటే సాధారణంగానే రాహుల్ గాంధీకి ఎక్కువ గౌరవం లభిస్తుంది అని వ్యాఖ్యానించారు. కాగా.. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించలేకపోయిన విషయం తెలిసిందే. దీనికి కాంగ్రెస్సే కారణమంటూ ఇటీవల కూటమిలోని భాగస్వామ్య పార్టీలు ఆరోపించాయి. అవకాశమిస్తే కూటమికి తాను సమర్థంగా నేతృత్వం వహిస్తానని సీఎం మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపించాయి. ఆమె నాయకత్వాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించగా.. సమాజ్వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), సీపీఐ మద్దతు తెలిపాయి. ఇదిలాఉండగా.. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి గాంధీ కుటుంబం ఎంత కారణమో అదేవిధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని మణిశంకర్ అయ్యర్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఎన్నోఏళ్లు కాంగ్రెస్కి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. ఈక్రమంలోనే మరోసారి కాంగ్రెస్పై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# అజెండా లేదు.. అభ్యర్థీ లేదు

- భాజపా ఛార్జిషీట్ విమర్శలపై కేజ్రీవాల్ కౌంటర్
- డిల్లీలో వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం
- ఆప్, బీజేపీ పరస్పర తీవ్ర విమర్శలు



డిల్లీ: భాజపా కు దిల్లీ విషయంలో ఎలాంటి అజెండా లేదని ఆమ్ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు చేశారు. వారికి ఇంతవరకు సీఎం అభ్యర్థి కూడా లేరని వ్యాఖ్యలు చేశారు. నన్ను ఎలా వేధించాలో మాత్రమే భాజపాకు తెలుసు అంటూ దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే.. ఛార్జ్షీట్ లిస్ట్(ఆరోప్ పత్ర) పేరిట ఆప్ ప్రభుత్వంపై భాజపా విమర్శలు చేసింది. ఈ ప్రభుత్వం దేశంలో అత్యంత అసమర్థ పాలన సాగిస్తోంది. అందరికీ ఉచిత నీరు అని వారు చెప్పారు. కానీ ప్రజలు మాత్రం ట్యాంకర్లకు వేలకువేలు చెల్లించాల్సి వస్తోంది. నగరాన్ని కాలుష్య రహితంగా మారుస్తామన్నారు. కానీ వాయు నాణ్యత ఏ స్థాయిలో ఉందో చూడండి. అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పారు. కానీ వారి మంత్రులే జైలుకు వెళ్లారు అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తీవ్ర విమర్శలు చేశారు.కేజ్రీవాల్ప్రభుత్వం యమునానదిని కాలుష్యమయంగా మార్చడంతో అక్కడ పండగలు చేసుకోవడం కూడా కుదరడం లేదు. కేజ్రీవాల్జీ మీరు ఆ నదిలో పవిత్ర స్నానం చేస్తా అన్నారు. ఆ సమయం వచ్చింది మరి అని సవాల్ విసిరారు. అలాగే మహిళల భద్రత గురించి ప్రశ్నలు వేశారు. నిర్భయ నిధులను ఎందుకు వినియోగించలేకపోతున్నారని అడిగారు. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ స్పందన వచ్చింది.

# ఇద్దరు ఆదివాసీ యువకులను చంపేసిన మావోలు

ఛత్తీస్గఢ్: బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దారుణ ఘటనకు పాల్పడ్డారు. పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరు యువకులను హత్య చేశారు. గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధి కోర్చోలి గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను మావోయిస్టులు శనివారం నాడు ఎత్తుకెళ్లిపోయారు. స్థానిక మార్కెట్కు వెళ్లిన వారిని కత్తులతో బెదిరించి బలవంతంగా తీసుకెళ్లిపోయారు.

అయితే ఇవాళ (సోమవారం) నాడు ప్రజాకోర్టు నిర్వహించిన మావోలు.. ఇద్దరినీ పోలీస్ ఇన్ఫార్మర్లుగా నిర్ధరించారు. ఆ నెపంతో గంగులూరు ఏరియా కమిటీ సభ్యులు వారిని హత్య చేసి స్థానిక అటవీ ప్రాంతంలో పడేశారు. గంగులూరు ఏరియా కమిటీ పేరుతో లేఖను మృతదేహాల వద్ద వదిలిపెట్టారు.

ఘటనపై కేసు నమోదు చేసిన బీజాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల మావోయిస్టులపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఛత్తీస్గఢ్, తెలంగాణ రాష్ట్రాలు సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రల్లో భద్రతా దళాలు, పోలీసులు భారీగా కూంబింగ్ చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు మావోలు తారసపడడంతో పెద్దఎత్తున ఎదురుకాల్పులు జరిగాయి. నారాయణపూర్–దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో అక్టోబర్ 05న భారీ ఎన్ కౌంటర్ జరిగింది.

# ప్రముఖ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

**90 ఏళ్ల వయస్సులో కూడా సినిమాలే ఆయన ఊపిరి**



న్యూఢిల్లీ శ్యామ్ బెనగల్ సోమవారం కన్నుమూశారు. ఆయన వయస్సు 90 ఏళ్లు. కొంత కాలంగా ఆయన కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ముంబైలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. బెనగల్ మరణాన్ని ఆయన కుటుంబ సభ్యులు ధృవీకరించారు. 1934 డిసెంబర్ 14న హైదరాబాద్ తిరుమలగిరిలో ఆయన జన్మించారు. శ్యామ్ బెనగల్కు భార్య నీరా బెనగల్, బిడ్డ పియా బెనెగల్ ఉన్నారు. డిసెంబర్ 14నే శ్యామ్ బెనగల్ తన 90వ పుట్టిన రోజు జరుపుకున్నారు. కానీ ఆ తరువాత కొద్ది రోజులకే ఆయన అనారోగ్యంతో ఆస్పత్రిపాలయ్యారు. గత కొన్నేళ్లుగా తన తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని, ఇప్పుడు ఆ సమస్య మరింత ఎక్కువ అవడం వల్లే చనిపోయారని పియా బెనగల్ మీడియాకు చెప్పారు. హైదరాబాద్లో పుట్టి పెరిగిన శ్యామ్ బెనగల్ సినీ పరిశ్రమలో దేశం గర్వించదగిన దర్శకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు.

**90 ఏళ్ల వయస్సులో కూడా సినిమానే ఊపిరి**

శ్యామ్ బెనెగల్ 90 ఏళ్ల వయస్సులో కూడా సినిమాలే ఊపిరిగా బతికారు. 90వ బర్త్ డే సందర్భంగా జాతీయ వార్తా సంస్థ పీటీఐతో మాట్లాడిన శ్యామ్ బెనెగల్... ప్రస్తుతం తాను రెండు, మూడు ప్రాజెక్ట్ను పని చేస్తున్నానని అన్నారు. ఆ మూడు కూడా ఒకదానికొకటి భిన్నమైనవే... బిగ్ స్క్రీన్ కోసం చేస్తున్నవే అని తెలిపారు. బర్త్ డే అంటే అందరికి వయస్సు పెరగడం లాంటిదేనని, ఆరోజు తాను పెద్దగా వేడుకలు చేసుకోనని వ్యాఖ్యానించారు. ఆఫీసులో సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయడం మాత్రమే జరుగుతుందన్నారు. శ్యామ్ బెనెగల్ వారానికి మూడుసార్లు డయాలసిస్ కోసం ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చినప్పటికీ... చివరి రోజుల్లో కూడా సినిమాలే ప్రపంచంగా బతికారు.

# మీడియాకు సారీ చెప్పిన సీవీ ఆనంద్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సంధ్యా థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో అన్ని వర్గాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఏ వ్యవస్థ వల్ల తప్పు జరిగిందన్న వాదనలు జరుగుతూనే ఉన్నా తప్పు జరిగిపోయింది.ఆ తర్వాత ఏం జరగాలి? తప్పు చేసిన వారిని శిక్షించాలి మరోసారి అలాంటివి జరగకుండా చూసుకునేందుకు ప్రయత్నించాలి. కానీ జరుగుతోంది వేరు. ఫలితంగా పోలీసులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు. ఎప్పుడూ కూల్ గా ఉండే కమిషనర్ సీవీ ఆనంద్ కూడా తన కోపం తెచ్చుకున్నారు.
నేషనల్ మీడియాను అమ్ముడుపోయారని మండిపడ్డారు. ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ఊహించలేకపోయారు. దీనికి కారణం నేషనల్ మీడియా పోలీసుల వాదనను ప్రజలకు చూపించకపోవడమే అని అంటున్నారు. కారణం ఏదైనా ఆయన మీడియాపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. దాంతో ఆయన క్షమాపణ చెప్పాలి వచ్చింది.కమిషనర్ సీవీ ఆనంద్ కేసులన్నింటినీ ఒకేలా చూస్తారు. సెలబ్రిటీ కేసు..మామూలు కేసు అన్నది కాదు. తప్పు చేసిన వారిని బయటకు తేవాలన్న లక్ష్యంతో పని చేస్తారు. ఏ కేసు విషయంలోనూ ఆయన ఒత్తిడికి గురయినట్లుగా ఇప్పటి వరకూ ఎవరూ చెప్పుకోరు. కానీ మొదటి సారి పోలీసులపై నింద పడుతూం టే త మ వాదన ప్ర జల్లోకి వెళ్లడం లేదన్న అభిప్రా యంతో ఆయన జాతీ య మీడియాపై నోరు జారారు.కానీ వెంటనే దిద్దుకున్నారు.

# యేసు క్రీస్తు ఆశిస్సులు రాష్ట్రం పై మెండుగా ఉండాలి

● ఒకరితో ఒకరు శాంతి, సమాధానంతో జీవించాలి
● క్రిస్టియన్లకు బరియల్ గ్రౌండ్‌కు భూమి కేటాయించాలి
● ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం,డిశంబరు,23: యేసు క్రీస్తు ఆశిస్సులు రాష్ట్రం, జిల్లా పై ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోడిరామమూర్తి స్టేడియం మైదానం ప్రక్కన గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ - 2024 కార్యక్రమానికి ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం క్రిస్టియన్ హైటీ కార్యక్రమన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తరపున, మంత్రి తరపున ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. 2014-19లో చర్చలకు పెయిటింగ్, తదితర ఎన్నో వినూత్న కార్యక్రమాలు, పథకాలు ప్రారంభినట్లు చెప్పారు. క్రిస్టియన్ సోదరులు బరియేల్ గ్రౌండ్ అడిగితే వారికి భూమి కేటాయించాలని అధికారులకు తెలియజేసి అవకాశం ఉంటే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించాలని సూచించినట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాస్టర్లలో గ్రూపులు ఉండకూడదని చెప్పారు. అందరూ సమానంగా ఉండాలన్నారు. ఒకరితో ఒకరు శాంతి, సమాధానం, ప్రేమతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్టమస్ హైటీకి విచ్చేసిన క్రిస్టియన్లకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ సందర్భంగా చర్చిల వద్ద భద్రత, పారిశుధ్యం, తాగునీరు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ల సమస్యలు దృష్టి సారిస్తామన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ హైటీ కార్యక్రమంలో క్రిస్టియన్లు ఒకరికొకరు గౌరవంగా పలుకరించుకోవాలన్నారు. మన పాపాలను పారద్రోలడానికి ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించారన్నారు. శాంతి, సమాధానాలతో అందరమూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ క్రిస్టియన్ల వేడుకలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. శాంతి, ప్రేమలతో అందరూ ముందుకు వెళ్లి ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలని కోరుతూ అందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.పాస్టర్ కృపానందం యేసు జనన్ని గూర్చిన వార్త క్రిస్టమస్ సందేశమన్నారు. సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమయు ఆయన కిస్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానం కలుగును గాక అనే వాక్యాలతో సందేశాన్ని అందించారు. పాపులు పొందవలసిన కష్టాలను యేసు క్రీస్తు అనుభవించి చనిపోయి మూడవ దినమున తిరిగి లేచినట్లు వివరించారు. కార్యక్రమంలో పాస్టర్ కృపారావు ప్రారంభ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జాన్ మాట్లాడుతూ క్రిస్టియన్ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రిస్టమస్ హైటీ వేడుకలకు లక్ష రూపాయలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. క్రిస్టియన్ లకు రియల్ గ్రౌండ్ ఏర్పాటు చేసుకునేందుకు భూ కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు.

# ఆర్టీసీ బస్ చోరీ



● ఖంగు తిన్న ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ● నర్సీపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన ఓ ఆర్టీసీ అద్దె బస్సు
● దొరికిన నిందితుడు ● కేసు నమోదు..విచారణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కార్లు...లారీలు... బైక్లు చోరీలకు గురి కావడం చూస్తుంటాం. కానీ ఆంధ్రప్రదేశ్లో ఏకంగా ఓ ఆర్టీసీ బస్సే అపహరణకు గురైంది. దీంతో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఖంగు తిన్నారు. దీనిపైన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనకాపల్లి జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. నర్సీపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన ఓ ఆర్టీసీ అద్దె బస్సు ఆదివారం చోరికి గురైంది. నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి నిరంతరం తునికి తిప్పే బస్సును విధులు పూర్తి అయ్యాక సిబ్బంది ఆదివారం రాత్రి డిపోలో పార్క్ చేశారు. అయితే సోమవారం తెల్లవారు జామున సుమారు 4:30 గంటల సమయంలో ఆ బస్సును తీసేందుకు పార్క్ చేసిన ప్రదేశానికి వేరే డ్రైవర్ వెళ్లి చూడగా అక్కడ బస్సు కనిపించ లేదు. దీంతో ఒక్క సారిగా షాక్కు గురైన ఆ డ్రైవర్ డిపో ఉన్నతాధికారులకు విషయం చెప్పాడు. వెంటనే డిపో మేనేజర్ ఆ బస్సు యజమానికి అపహరణకు గురైన సమాచారం అందించారు. అందరు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. రెండు బృందాలుగా ృందాలుగా ఏర్పడి గాలింపులు చేపట్టారు. బస్సు ఆచూకీని కనిపెట్టారు. నర్సీపట్నం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి వెళ్లే మార్గంలో బస్సు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బస్సును చోరీ చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి మీద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసు గురించి నర్సీపట్నం సీఐ మాట్లాడుతూ... సోమవారం ఉదయం బస్సు చోరికి గురైనట్లు ఫిర్యాదు వచ్చింది. గీతంరాజు అనే వ్యక్తి ఏపీఎస్ఆర్టీసీకి ఐదు అద్దె బస్సులను నడుపుతున్నారు. వీటిల్లో నర్సీపట్నం నుంచి తుని రూట్లో తిరిగే బస్సు చోరికి గురైంది. ఆదివారం రాత్రి 10:45 గంటలకు డ్రైవర్ డిపోలో పార్క్ చేశాడు బస్సును క్లీన్ చేయాలని క్లీనర్కు చెప్పి డ్రైవర్ వెళ్లి పోయాడు. రాత్రి 1 గంట సమయంలో బస్సును క్లీనర్ క్లీన్ చేశాడు. అయితే తాళం బస్సుకే వదిలేసి క్లీనర్ వెళ్లి పోయాడు. ఉదయం వేరే డ్రైవర్ వచ్చి చూస్తే బస్సు కనిపించ లేదు. ఈ ఫిర్యాదును పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. టీమ్లు ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టమన్నారు. ఆ మేరకు మూడు టీమ్లు ఫామ్ చేశాం. సీసీ కెమెరాలను పరిశీలించేందుకు ఒక టీము, రెండు రూట్ల చెక్ చేసేందుకు రెండు టీమ్లు ఏర్పాటు చేశాం. చింతపల్లి లిమిట్స్లో ఈ బస్సు ఉన్నట్లు సమాచారం అందింది. అదే విషయాన్ని ఎస్పీకి చెప్పాను. చింతలూరు ఎస్ఐతో కాంటాక్ట్ చేయమన్నారు. వారు రెస్పాండ్ అయ్యారు. ఇద్దరు పోలీసులను పంపించారు. అందరు కలిసి బస్సును నిందితుడుని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ న్ను కలిగి ఉన్నాడు. గతంలో బస్సులను నడిపిన అనుభవం కూడా ఉంది. విచారణ అనంతరం నిందితుడి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్



తిరుమల: తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్. శ్రీవారి దర్శనం కోసం వచ్చే స్థానికులకు వచ్చే ఏడాది జనవరి 5న స్థానిక దర్శన కోటా టోకెన్లను జారీ చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. కాగా, ఇటీవల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతీ నెల మొదటి మంగళవారం తిరుపతి స్థానికులకు స్వామి వారి దర్శనం కల్పించనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జనవరి 7న మొదటి మంగళవారం తిరుపతి స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు టోకెన్లు జారీ చేయనుంది. తిరుపతి మహతి ఆడిటోరియం, తిరుమల బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దర్శన టోకెన్లు జారీ చేయనున్నట్లు వెల్లడించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలలోని స్థానికులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డులు చూపించి టోకెన్లు పొందాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ నెల 25న..
మార్చి నెల శ్రీవాణి టికెట్ల కోటాను ఈ నెల 25న ఉదయం 11 గంటలకు, మార్చి నెల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఈ నెల 26న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు తిరుమలలోని వసతి గదుల కోటాను సైతం విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్పును భక్తులు గమనించాలని.. టీటీడీ అధికారిక వెబ్ సైట్ లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని స్పష్టం చేశారు.


భక్తులకు గుడ్ న్యూస్
మరోవైపు, తిరుమలలో ఆధ్యాత్మిక, పర్యావరణ, వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యత, సామాన్య భక్తులకు మరింత మెరుగైన సేవలందించేలా కసరత్తు చేస్తున్నట్లు ఈవో జె.శ్యామలరావు తాజాగా వెల్లడించారు. గత 6 నెలలుగా టీటీడీ చేపట్టిన కార్యక్రమాలతో పాటు సీఎం చంద్రబాబు విజన్ - 2047 ఆధునిక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని ప్రకటించారు. తుడా మాస్టర్

**తిరుపతి స్థానికులకు 5న టోకెన్లు జారీ**

ప్లాన్‌లో భాగంగా.. ప్రస్తుత అవసరాలకు వసతులు సరిపోవడం లేదని అన్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం ద్వారా 18 ప్రాజెక్టులకు సంబంధించి ప్రణాళికలు అందించేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానించామని చెప్పారు.గడిచిన 6 నెలల్లో లడ్డూ ప్రసాదం రుచి పెంచడం సహా నెయ్యి పరీక్షలు చేయడం, బయటి ల్యాబుల్లో ముడిసరుకు నాణ్యతను మెరుగుపరచడం, కంపార్ట్‌మెంట్లలో భక్తులకు నాన్ స్టాప్ అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు ఈవో వెల్లడించారు. తిరుమలలోని హోటళ్లలో రుచికరమైన వంటకాలు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం వంటివి చేపట్టామని అన్నారు. దాతల విశ్రాంతి గృహాలకు దేవుళ్ల పేర్లు మాత్రమే ఉంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. టీటీడీ సేవల్లో పారదర్శకత, సామర్థ్యం పెంచేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. యాత్రికుల వసతి, దర్శనం, ఇతర సేవలు వేగవంతం చేసేందుకు మాన్యువల్ కార్యకలాపాలకు బదులుగా ఆటోమేషన్ చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సేవ కోసం ఏఐ చాట్ బాట్‌ను కూడా పరిచయం చేయాలని ఆలోచిస్తున్నట్లు వివరించారు.

## హీరో అల్లు అర్జున్‌కు మళ్లీ నోటీసులు

● సంధ్యా థియేటర్ తొక్కిసలాట కేసులో బిగ్ ట్విస్ట్
● ఇప్పటికే కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు
● కేసుకు సహకరించాలని ధర్మాసనం సూచన



హైదరాబాద్‌: సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ ఘటనలో ఈ నోటీసులు ఇచ్చారు పోలీసులు. అల్లు అర్జున్ బెయిల్ రద్దు అంశంపై పోలీస్ శాఖ ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోంది. ఈసారి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను సవాల్ చేస్తూ..సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ యాక్టివిటీ ఉందంటూ పోలీస్ శాఖ భావిస్తోంది. అందుకే సీసీటీవీ ఫుటేజీ, ఘటన జరిగిన రోజు దొరికిన వీడియో ఫుటేజ్ ఆధారంగా పక్కా ఆధారాలు సేకరిస్తోన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు పంపడం ఆసక్తిగా మారింది.కాగా డిసెంబర్ 4వ తేదీని పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. అలాగే ఆమె కుమారుడు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఈ పిల్లాడు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన అందరినీ కలిచివేసింది. ఇక దీనిపై పోలీస్ కేసు కూడా నమోదైంది. సంధ్యా థియేటర్ నిర్వాహకులు, మేనేజర్లతో పాటు హీరో అల్లు అర్జున్ పై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఏ11 గా ఉన్న అల్లు అర్జున్ ను హఠాత్తుగా అరెస్ట్ చేయడం తీవ్ర కలకలం రేపింది. కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినా బన్నీ ఒక రోజు రాత్రంతా చంచల్ గూడ జైలులో గడిపాడు. ఆ మరుసటి రోజు విడుదలయ్యాడు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు అల్లు అర్జున్ కు మళ్లీ నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. మొత్తానికి ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. దీనికి తోడు రాజకీయ నాయకులు ఈ కేసుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో పొలిటికల్ గా కూడా హీట్ పెరుగుతోంది.

## ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని ఏసుక్రీస్తు సూచించారు

● ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి ●అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
● అందరిలో ప్రవహించేది ఎరుపు రక్తమే ● పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి సీతక్క ● పోలీస్‌లు వద్దు అని చెప్పినా అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిండు ●పుష్ప సినిమాలో పోలీస్ లను విలన్‌గా దొంగను హీరోగా చూపించడం దేనికి సంకేతం ● మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు.
దేశానికి ప్రధానమంత్రిగా కొనసాగిన మన రాష్ట్ర తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు సైతం ఏసుక్రీస్తును కొనియాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడడంలో అనేక చర్యలు తీసుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే ప్రతి ఒక్కరు నచ్చిన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. పుట్టుక మన చేతిలో లేదని గిట్టుక మాత్రం మన చేతులను ఉందని, ప్రతి ఒక్కరు తమ ఇష్ట దైవాన్ని పూజించే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. హిందువులు భగవద్గీత, క్రిష్టియన్ లు బైబిల్, ముస్లింలు ఖురాన్ లో పేర్కొన్న అంశాలను పాటిస్తారని, వారి వారి మతాలను గౌరవిస్తూ ముందుకు పోతున్న ప్రతి వ్యక్తి అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ముందుకు సాగుతూ సంక్షేమ ఫలాలను చేపడుతూ అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందోనని, రానున్న సంవత్సరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ఎవరి విశ్వాసం వారికి ఉంటుందని ప్రతి ఒక్కరు తమ విశ్వాసాలను కాపాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ముందుకు సాగాలని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తున్న వారు తమ పిల్లలను చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా అవగాహన కల్పించాలనిఅన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలో పురాతన శిలువలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తానని, పాస్టర్లకు గౌరవ వేతనం అందించే విధంగా చొరవ చూపడంతో పాటు చర్చి నిర్మాణాలకు సహకరిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ , మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ విజయభాస్కర్, పాస్టర్లు సుదర్శన్ రావు, రవి ఐజయ్య, బి. పాల్, అశోక్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్షీని కలిసిన అల్లు అర్జున్ మామ

● టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌తో భేటీ ● మధ్యలోనే వెళ్లిపోవడంతో రకరకాల వార్తలు ● మీటింగ్‌పై క్లారిటీ ఇచ్చిన టీపీసీసీ చీఫ్



హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటన చుట్టూ తెలంగాణ రాజకీయాలు మంట పుట్టిస్తున్నాయి. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని బీఆర్ఎస్ తెగ ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లడం, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలవడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఆయన మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయారని, దీపాదాస్ ఏం మాట్లాడలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. 'స్వేచ్ఛ %-% బిగ్ టీవీ'తో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తమ కాంగ్రెస్ కుటుంబ సభ్యుల్లో ఒకరని అన్నారు.తమను కలవడానికి వచ్చినట్టు ముందుగా సమాచారం లేదని తెలిపారు. అక్కడ ఉన్న మీడియా వాళ్ళని చూసి పబ్లిక్ ఎక్కువగా ఉన్నారు అంటూ ఆయన వెళ్ళిపోయారని చెప్పారు. బయటకు వెళ్లిన వెంటనే తనకు ఫోన్ చేసి మాట్లాడారని తెలిపారు. అల్లు అర్జున్ మీద కక్ష చూపించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు మహేష్ గౌడ్. ఆయన మామ కాంగ్రెస్ సభ్యుడే అని, అప్పుడు అల్లు అర్జున్ కూడా తమ కుటుంబ సభ్యుడే అవుతారని పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం కోరినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అల్లు అర్జున్ సంఘటనను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడాక గానీ ప్రతిపక్షాలకు గుర్తు రాలేదని వ్యాఖ్యానించారు. ఇక, చిత్రసీమ ఆంధ్రాకు వెళ్తుందని చాలా సిల్లీగా మాట్లాడుతున్నారని అన్నారు. అసలు చిత్రసీమ ఇక్కడకు వచ్చిందే కాంగ్రెస్ నాయకుల వల్ల అని గుర్తు చేశారు. ఇండస్ట్రీకి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు టీపీసీసీ చీఫ్.

## వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదు

● దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలి ● దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది ● మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలనీ, దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను మరియు సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజం లో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని అన్నారు. దివ్యాంగులపై సమాజంలో ఇప్పటికీ కొంత చిన్న చూపు ఉందని, ప్రతీ ఒక్కరూ భాద్యతగా వారితో ప్రేమగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, డి డ బ్లు ఓ శిరీష, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, సంఘం రాష్ట్ర మరియు జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్లు




హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ విధివిధానాలపై చర్చించే అవకాశముంది. భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది.





## క్రైస్తవ సోదరులకు ప్రత్యేకం

# క్రిస్మస్ ఈవ్

## డిసెంబర్ 25 ముందు రోజు జరుపుకునే పండుగ

**డిసెంబర్ 25వ తేదీకి చారిత్రక మరియు మతపరమైన ప్రాముఖ్యత ఉంది. యేసు జన్మించిన ఖచ్చితమైన చారిత్రక తేదీ తెలియకపోయినా, డిసెంబర్ 25వ తేదీని ప్రారంభ క్రైస్తవ నాయకులు శీతాకాలము చుట్టూ ఇప్పటికే జరుపుకునే అన్యమత పండుగలతో సమానంగా ఎంచుకున్నారు. యేసు జనన వేడుకను ఇప్పటికే ఉన్న పండుగలతో సమలేఖనం చేయడం ద్వారా, క్రైస్తవ నాయకులు క్రైస్తవ మతాన్ని మతమార్పిడి చేసుకునేవారికి మరింత ఆకర్షణీయంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్ 25వ తేదీ యేసు జననాన్ని జరుపుకోవడానికి ప్రతీకాత్మక తేదీగా విస్తృతంగా ఆమోదించబడింది మరియు డిసెంబర్ 24వ తేదీ క్రిస్మస్ ఈవ్ ప్రధాన వేడుకకు ముందు సాయంత్రం అయింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్కృతులు, ప్రత్యేక భోజనాలు, చర్చి సేవలు మరియు బహుమతుల మార్పిడితో సహా వివిధ సంప్రదాయాలతో క్రిస్మస్ ఈవ్ను జరుపుకుంటారు మరిన్ని వివరాలలోకి వెళితే...**

డిసెంబర్ 25 అనే సాంప్రదాయ తేదీ క్రీ.శ. 273 నాటిది. సూర్యుడిని గౌరవించే రెండు అన్యమత పండుగలు కూడా ఆ రోజున జరుపుకునేవారు, మరియు అన్యమత ప్రభావాన్ని ఎదుర్కోవడానికి డిసెంబర్ 25 ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు వరకు, కొంతమంది క్రిస్మస్ పట్ల అసౌకర్యంగా భావిస్తున్నారు ఎందుకంటే ఆ రోజున జరిగే అన్యమత పండుగల వల్ల అది ఏదో విధంగా కలుషితమైందని వారు భావిస్తారు. కానీ క్రైస్తవులు చాలా కాలంగా సువార్త సంస్కృతిని అధిగమించడమే కాకుండా, దానిని కూడా మారుస్తుందని నమ్ముతారు. క్రీ.శ. 320లో, ఒక వేదాంతవేత్త ఈ విమర్శకు సమాధానమిస్తూ, "సూర్యుని పుట్టుక కారణంగా అన్యమతస్థుల మాదిరిగా కాకుండా, దానిని సృష్టించిన వ్యక్తి కారణంగా మేము ఈ రోజును పవిత్రంగా భావిస్తాము."

అలా చెప్పిన తర్వాత, మీరు ఇలా అడగవచ్చు, "ఇది నిజంగా ముఖ్యమా?" ఒక కోణంలో, సమాధానం లేదు. క్రైస్తవ విశ్వాసం యొక్క ఏ సిద్ధాంతమూ క్రీస్తు పుట్టిన ఖచ్చితమైన రోజు మరియు సంవత్సరాన్ని తెలుసుకోవడంపై ఆధారపడి ఉండదు. మరియు కొత్త నిబంధనలో ఆయన పుట్టిన తేదీపై ఎటువంటి ఒత్తిడి లేదు. క్రిస్మస్ జరుపుకోవాలని ఎవరికీ ఎప్పుడూ చెప్పబడలేదు. ప్రాధాన్యత అనేది ఎల్లప్పుడూ ఆయన పుట్టిన వాస్తవంపై ఆధారపడి ఉంటుంది, తేదీపై కాదు. కానీ అది మొత్తం కథను చెప్పదు. క్రైస్తవ్యం అనేది కొన్ని చారిత్రక వాస్తవాలపై ఆధారపడిన విశ్వాసం. ఈ క్రిస్మస్ పండుగ నాడు, ఈ గొప్ప సత్యంలో మనం ఆనందిద్దాం:
శతాబ్దాలుగా, క్రిస్మస్ను ఒకే రోజుగా కాకుండా ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో మొత్తం సీజన్గా జరుపుకునేవారు, డిసెంబర్ 24, క్రిస్మస్ ఈవ్తో ప్రారంభమై. బహుశా పెద్ద వేడుక రోజుకు ముందు సాయంత్రం జరుపుకునే ఆచారం పురాతన యూదుల లెక్కింపును ప్రతిధ్వనిస్తుంది. పూర్వ యూదులలో, ఒక రోజు సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమై మరుసటి సాయంత్రం ఆరు వరకు కొనసాగింది.

**క్రిస్మస్ అంటే "క్రీస్తు-మాస్". క్రీస్తును ఆరాధించుట.**
పుట్టిన తేదీ ఒక అంచనా అయినప్పటికీ, దానిని పాటించే సంప్రదాయం కనీసం నాల్గవ శతాబ్దం నాటిది. చర్చి ప్రభావంతో, క్రైస్తవ సంప్రదాయాలు యూరప్ అంతటా అన్యమత పండుగలను భర్తీ చేశాయి. తరచుగా, మరింత అమాయక అన్యమత ఆచారాలు కొన్ని క్రిస్మస్ లోకి తీసుకురాబడ్డాయి, కొత్త అర్థంతో రూపాంతరం చెందాయి.



**క్రిస్మస్ ఈవ్ చరిత్ర**
1521 క్రిస్మస్ ఈవ్ నాడు, విట్టెన్బర్గ్లో జనసమూహం అల్లర్లు చెలరేగింది, ఎలెక్టర్ ఫ్రెడరిక్ ఆదేశాలకు విరుద్ధంగా, ఆండ్రియాస్ కార్ల్స్టాడ్ట్ వారికి సామూహిక ప్రార్థనలో మరింత "సంస్కరణ" తెచ్చారు. అయితే ఉత్సాహంగా ఉన్నకొందరు చర్చి దీపాలను పగలగొట్టి, గాయక బృందాన్ని చరచి పూజారులను బెదిరించి, లూథర్ మొదటి క్రిస్మస్ చెట్టును నరికివేసి ఉంటాడని భావిస్తున్నారు. కథ అపోక్రిఫాల్ కావచ్చు,
కానీ 1538 క్రిస్మస్ ఈవ్ నాడు, ఓహ్, మేము పేదవాళ్ళం, మనకు ఇవ్వబడిన ఈ గొప్ప ఆనందం పట్ల మనం చాలా చల్లగా మరియు ఉదాసీనంగా ఉండాలి" అనిఆనందకరంగా , పాడుతూ ఆనందక్షణాలు అనుభవించాలని చెప్పాడు. నాటి నుంచి క్రిస్మస్ ఈవ్ క్రీస్తు జ్ఞాపక చిహ్నంగా భావించి నాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటారు క్రైస్తవులు.
సర్ జాన్ రెరెస్బీ తన జ్ఞాపకాలలో, 1682 క్రిస్మస్ ఈవ్ నాడు తన పేద అద్దె దారులను విందుకు ఎలా ఆహ్వానించాడో చెప్పాడు.
మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో, 1914 క్రిస్మస్ ఈవ్ నాడు అనేక దళాలకు ప్రసిద్ధ క్రిస్మస్ సంధి ప్రారంభమైంది, ఆ సీజన్లో అంతర్లీనంగా ఉన్న మంచి శక్తిని ప్రదర్శించింది.

## క్రిస్మస్ ఈవ్ ఫిష్ డిన్నర్ సంప్రదాయం

1942 యునైటెడ్ స్టేట్స్లోని అనేక ఇటాలియన్ వలస మరియు ఇటాలియన్ అమెరికన్ కమ్యూనిటీలలో, సెవెన్ ఫిష్ల పండుగ అనేది క్రిస్మస్ ఈవ్లో అర్ధరాత్రి మాస్కు హాజరుకావడంతో పాటు ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఇటలీ , క్రిస్మస్ ఈవ్ను లా విజిలియా డి నాటలే ("ది విజిల్ ఆఫ్ ది నాటివిటీ") అని పిలుస్తారు మరియు భోజనాన్ని సెనా డెల్లా విజిలియా లేదా "డిన్నర్ ఆఫ్ జాగరణ" అని పిలుస్తారు. ఇతర పేర్లలో సెనోన్ డెల్లా విజిలియా ("విజిల్ ఆఫ్ ది గ్రేట్ డిన్నర్") మరియు, లా విజిలియా ఉన్నాయి. నిజానికి, ఫీస్ట్ ఆఫ్ ది సెవెన్ ఫిష్ల భోజనానికి ప్రత్యేకంగా ఇటాలియన్ అమెరికన్ పేరు అని నమ్ముతారు. యునైటెడ్ స్టేట్స్లో 19వ మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో సిసిలీ మరియు ఇటలీలోని ఇతర దక్షిణ ప్రాంతాల నుండి వలస వచ్చిన ఇటాలియన్ అమెరికన్లలో విందు సంప్రదాయం అభివృద్ధి చెందింది . ఫిలడెల్ఫియా వార్తాపత్రికలో 1980వ దశకంలో ఫీస్ట్ ఆఫ్ ది సెవెన్ ఫిష్ అనే పేరు యొక్క మొట్టమొదటి ముద్రిత ప్రస్తావన కనిపించింది –సముచితంగా, విందు ఆ నగరంలో ఒక ప్రసిద్ధ సంప్రదాయం. ఏడవ సంఖ్య ప్రతీకాత్మకంగా పరిగణించబడుతుంది, అయినప్పటికీ అది దేనిని సూచిస్తుందనే దానిపై అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఇది కాథలిక్ చర్చి ఏడు మతకర్మలను లేదా రోమ్లోని ఏడు కొండలను సూచిస్తుందని చాలా మంది పేర్కొన్నారు .

**యేసు బెత్లెహేములో ఎప్పుడు జన్మించాడు?**
యేసు జననం మరియు స్థలం గురించి బైబిల్ మనకు ఖచ్చితంగా చెబుతుంది. కానీ ఖచ్చితమైన తేదీ కాదు. చాలా మంది క్రైస్తవులు డిసెంబర్ 25న క్రీస్తు జన్మదినాన్ని జరుపుకున్నప్పటికీ, అది ఎల్లప్పుడూ అలా జరగలేదు. వాస్తవానికి, ప్రారంభ సంఘ పితామహులలో ఒకరైన అలెగ్జాండ్రియాకు చెందిన క్లెమెంట్ క్రీస్తు ఈ రోజున, అంటే నవంబర్ 17, 3 BC న జన్మించాడని ఊహించాడు!

**ప్రతి ఆదివారం క్రీస్తు పునరుత్థాన వేడుక**
ఆదిమ సంఘంలో యేసు జనన వేడుకలు లేనట్లు కనిపిస్తోంది. బదులుగా, ప్రతి ఆదివారం క్రీస్తు పునరుత్థాన వేడుకగా ఉండేది. పస్కా మరియు పెంతెకోస్తు అనే యూదుల పండుగలు క్రీస్తు మరణం మరియు పునరుత్థానంతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నందున, సంఘములోని యూదు మతమార్పిడి చేసిన వారు కొంతకాలం పాటు జరుపుకుంటూనే ఉన్నారు. మూడవ శతాబ్దంలో, తూర్పున ఉన్న కొన్ని చర్చిలు జనవరి 6ని ఎపిఫనీగా జరుపుకోవడం ప్రారంభించాయి, క్రీస్తు తనను తాను మెస్సీయగా ప్రజలకు వెల్లడించిన సమయం. యేసు అవతారం – దేవుడు మనిషి అయినప్పుడు – కూడా ఈ సమయంలో జ్ఞాపకం చేసుకున్నారు. క్రీస్తు జన్మించిన రాత్రి వసంతకాలంలో లేదా వేసవిలో అయి ఉంటుందని చాలామంది ఊహించారు. కొందరు మే 20 అనిబీ మరికొందరు ఏప్రిల్ 19 లేదా 20 తేదీని నిర్ణయించారు. మరికొందరు మార్చి 25వ తేదీని ఎక్కువగా అనుకున్నారు. ఎవరికీ నిజంగా తెలియదు.

**డిసెంబర్ 25వ తేదీని క్రిస్మస్**
1354 నాటికి, రోమ్ బిషప్ డిసెంబర్ 25వ తేదీని క్రీస్తు జన్మదినంగా పాటిస్తున్నారని వ్రాతపూర్వక ఆధారాలు ఉన్నాయి. డిసెంబర్లో నాలుగు ప్రధాన రోమన్ పండుగలు జరిగాయి, వాటిలో సూర్య దేవుడు తిరిగి రావడాన్ని జరుపుకునే సాటర్నాలియా కూడా ఉంది. వీటిలో కొన్ని దేవుని కుమారుని రాకను జరుపుకునే క్రైస్తవ వేడుకకు అనుగుణంగా ఉన్నాయి. ఐరోపాలో క్రైస్తవ్యం విస్తరించడంతో, క్రీస్తు అనుచరులు డిసెంబర్ 25వ తేదీని క్రిస్మస్గా జరుపుకోవడం కొనసాగించారు మరియు ప్రతి జాతీయత క్రైస్తవ్యం లోకి మారడంతో అది వేడుకకు దాని స్వంత ఆచారాలను తీసుకువచ్చింది. కానీ అలెగ్జాండ్రియాకు చెందిన క్లెమెంట్ ఈ రోజున "మెర్రీ క్రిస్మస్" శుభాకాంక్షలు తెలిపేవాడు.
ఈఏడాది క్రిస్మస్ ఈవ్ డిసెంబర్ 24వ తేదీ మంగళవారం వస్తుంది, డిసెంబర్ 25వ తేదీ బుధవారం క్రిస్మస్ రోజు ముందు వస్తుంది.

**అనీల్‌కుమార్**
**దైవ సేవకులు**





## క్రిస్మస్ ఈవ్ సంప్రదాయాలు

క్రిస్మస్ ఈవ్ (క్రిస్మస్ రోజు ముందు సాయంత్రం) అప్పుడు రాత్రి వేళల్లో మంటలు వేసుకుని ఆ వెచ్చటి వేడి వాతావరణంలో చర్చి ఆవరణలలో, కథ చెప్పడం, విందులు, నృత్యం మరియు కొన్నిసార్లు విదూషణలతో చర్చలు జరుపుకునేవారు. ఇక కొన్ని దేశాలలో మరికొన్ని సంప్రదాయాలు పాటించేవారు
**జర్మనీ:** సెయింట్ నికోలస్ కోసం షూ బైట ఉంచుతారు.
**స్వీడన్:** కుటుంబం మరియు స్నేహితులతో క్రిస్మస్ ఈవ్ విందు చేస్తారు
**ఫిన్లాండ్:** ప్రియమైనవారి కోసం కొవ్వొత్తులను వెలిగించడానికి స్మశానవాటికలను సందర్శిస్తారు
**యునైటెడ్ స్టేట్స్:** శాంతా క్లాజ్ కోసం కుకీలు మరియు పాలు బైట ఉంచుతారు



# క్షీణించిన వినోద్ కాంబ్లి ఆరోగ్యం

న్యూఢిల్లీ: అనారోగ్య పరిస్థితితో కొద్ది వారాలుగా ఇబ్బంది పడుతూ గతం శనివారం రాత్రి థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరిన భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. అవసరమైన వైద్యపరీక్షలు చేసినప్పటికీ ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు.

52 ఏళ్ల కాంబ్లి ఇటీవల మరోసారి వార్తల్లోకి వచ్చారు. తన చిన్ననాటి మిత్రుడు, లెజెండ్రీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ను ఇటీవల రమాకాంత్ అచ్రేకర్ మెమోరియల్‌లో కాంబ్లి కలుసుకున్నారు. ఈ ఈవెంట్‌లో ఆయన వీల్‌చైర్‌లో కూర్చుని కనిపించినప్పటి నుంచి క్రికెట్ అభిమానులు ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారు.

కాంబ్లి తీవ్ర అనారోగ్యం పాలుకావడం ఇదే మొదటిసారి కాదు. అయితే ఈసారి ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు 1983 వరల్డ్ కప్ స్క్వాడ్ మెంబర్లు ముందుకు వచ్చారు. సాయం అందుకునేందుకు కాంబ్లీ సైతం సంసిద్ధత వ్యక్తం చేశారు. రిహాబిలేషన్ సెంటర్‌కు వెళ్లేందుకు తాను సిద్ధమేనని, అక్కడికి వెళ్లేందుకు తనకెలాంటి భయం లేదని, తన కుటుంబం కూడా తనతోనే ఉందని ఇటీవల వెల్లడించారు. జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనకు చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లి గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని చెప్పారు. బీసీసీఐ కూడా తనకు హెల్ప్ చేస్తుందని అనుకుంటున్నానని, అబెయ్ కురువిల్ల (మాజీ ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లి తెలిపారు. సచిన్ తనకు ఎప్పుడూ ఏమీ చేయలేదని అనుకునేవాడినని, అయితే తనకు గతంలో రెండు సర్జరీలు జరిగినప్పుడు మెడికల్ బిల్స్ ఆయనే చెల్లించారని, తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కుంబ్లే తెలిపారు.

# బాక్సింగ్ డే టెస్టులో భారత్ రికార్డు

- ఈ నెల 26 నుంచి ఇండియా-ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్
- మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్‌తో బాక్సింగ్ డే టెస్టు ఆడనున్న భారత్
- కోహ్లీ, బుమ్రా, జడేజా బాక్సింగ్ డే టెస్టుకు స్పెషల్





బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కీలకమైన బాక్సింగ్ డే టెస్టుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-1తో ఇరు జట్లు సమంగా ఉన్న ఈ సిరీస్‌లో.. డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ టెస్టులో టీమ్ఇండియాకు విజయం ఎంతో అవసరం. గత రెండు బాక్సింగ్ డే టెస్టుల్లో విజయం సాధించిన టీమ్ఇండియా మరోసారి సత్తా చాటాలి. మరి ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టులో ఇప్పటివరకూ భారత్ రికార్డులు ఎలా ఉన్నాయో చూద్దాం..ఇప్పటివరకూ భారత్ ఆస్ట్రేలియాతో 9 బాక్సింగ్ డే టెస్టుల్లో ఆడగా మిశ్రమ ఫలితాలే లభించాయి. ఇందులో రెండింట్లో మాత్రమే టీమ్ ఇండియా గెలవగా.. ఐదింట్లో ఆసీస్ విజయాలు నమోదు చేసింది. రెండు డ్రాగా ముగిశాయి. 1985లో తొలిసారిగా భారత్, ఆస్ట్రేలియా తలపడగా.. ఆ మ్యాచ్ డ్రాగా తేలింది. ఆ తర్వాత జరిగిన ఐదు టెస్టుల్లో ఆసీస్‌దే గెలుపు. 2014లో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. 2018లో విరాట్ కోహ్లీ నేతృత్వంలో.. బాక్సింగ్ డే టెస్టులో భారత్‌కు తొలిసారి విజయం లభించింది. 2020లో అజింక్యా రహానె కెప్టెన్సీలో మరోసారి భారత్ సత్తా చాటింది. 8 వికెట్ల తేడాతో ప్రత్యర్థిపై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రహానె అద్భుత శతకం(112)తో రాణించాడు. ఇక మెల్‌బోర్న్ వేదికగా భారత్ మొత్తం 14 టెస్టులు ఆడగా.. నాలుగు విజయాలు నమోదు చేసింది. రెండు డ్రాలు, ఎనిమిది అపజయాలు ఉన్నాయి. మెల్‌బోర్న్ వైదికపై ఆస్ట్రేలియాతో జరిగన గత రెండు బాక్సింగ్ డే టెస్టుల్లో భారతే విజయం సాధించింది. ప్రస్తుత బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో మరోసారి భారత్ సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఇక మొత్తంగా అన్ని జట్లతో కలిసి భారత్.. 18 బాక్సింగ్ డే టెస్టులు ఆడింది. ఇందులో 4 విజయాలు, మూడు డ్రాలు ఉన్నాయి.

**మెల్‌బోర్న్‌లో కోహ్లీ అదరగొడితే..**

ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ మైదానంలో ఆడిన మూడు టెస్టుల్లో విరాట్ కోహ్లీ 52.66 సగటుతో 316 పరుగులు సాధించాడు. అందులో ఓ సెంచరీ, రెండు అర్ధసెంచరీలు ఉన్నాయి. 2014లో ఇక్కడ సాధించిన 169 ఇన్నింగ్స్‌తో విరాట్ పేరు మార్మోగిపోయింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ 54 పరుగులతో జట్టుకు ఓటమి తప్పించాడు. ఇదే మైదానంలో విరాట్.. క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే టీ20 ఇన్నింగ్స్ ఆడాడు. రెండేళ్ల కిందట టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై ఛేదనలో 53 బంతుల్లో 82 పరుగులతో జట్టును గెలిపించిన తీరును అభిమానులను ఎప్పటికీ మరిచిపోలేరు. అయితే.. కోహ్లీ ప్రస్తుత ఫామ్ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. తనకు అచ్చొచ్చిన పిచ్‌పై మునుపటిలా చెలరేగితే మాత్రం భారత్‌కు తిరుగుండదు. 2018లో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన టెస్టులో బుమ్రా (6/33) అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రస్తుత టోర్నీలో జోరు మీదున్న ఈ స్టార్ పేసర్ మరోసారి బంతితో చెలరేగడం ఖాయమే.

**బాక్సింగ్ డే పేరు ఎలా వచ్చిందంటే..**

'క్రిస్మస్ బాక్స్' పేరు మీదగా 'బాక్సింగ్ డే' వచ్చింది. క్రిస్మస్ తర్వాత రోజున.. 'క్రిస్మస్ బాక్స్' పేరుతో తమ సేవకులకు వారి యజమానులు డిసెంబర్ 26న బాక్సుల్లో బహుమతులు అందిస్తుంటారు. అందులో ఆహార పదార్థాలతో పాటు నగదు, ఇతర వస్తువులు ఇస్తుంటారు. దీంతో ఆ రోజుని బాక్సింగ్ డే అని పిలవడం ప్రారంభమైంది. అలా కామన్‌వెల్త్ దేశాల్లో బాక్సింగ్ డే పేరు అందరికీ పరిచయమైంది. ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్ డే (డిసెంబర్ 26) రోజున ప్రారంభమయ్యే మ్యాచ్.. 'బాక్సింగ్ డే టెస్టు'గా స్థిరపడింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025
# ఆతిథ్యంపై వీడిన అనిశ్చితి



హైబ్రిడ్ మోడల్‌లోనే టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్యంపై అనిశ్చితి వీడిన విషయం తెలిసిందే. బీసీసీఐ కోరిక మేరకు హైబ్రిడ్ మోడల్‌లోనే టోర్నీ జరిపేందుకు పీసీబీ అంగీకరించింది. అయితే పీసీబీ కోరినట్లుగా 2024-27 మధ్య ఐసీసీ ఈవెంట్లలో ఇండో, పాక్ మ్యాచ్‌లు.. భారత్ లేదా పాకిస్థాన్‌లో ఎక్కడ జరిగినా తటస్థ వేదికలోనే నిర్వహిస్తారు. భద్రతా కారణాల దృష్ట్యా పాక్‌లో పర్యటించబోమని ఐసీసీకి బీసీసీఐ తేల్చిచెప్పడంతో.. పీసీబీ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు సిద్ధమైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు తటస్థ వేదికగా దుబాయ్‌ని ఎంపిక చేశారు. సెమీ ఫైనల్స్, ఫైనల్ కూడా దుబాయ్‌లోనే జరుగుతాయి. ఈ విషయాన్ని పీసీబీ ప్రతినిధి అమిర్ మీర్ ఆదివారం ఓ ప్రకటనలో చెప్పారు. ఒకవేళ భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే.. తుది పోరు లాహోర్‌లో జరగనుందని తెలుస్తోంది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తుది షెడ్యూల్‌ను ఐసీసీ త్వరలో ప్రకటించనుంది. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా.. ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలలో మాత్రమే ఇండో, పాక్ జట్లు తలపడుతున్నాయి.

# సంజూ శాంసన్ త్యాగం..
## వచ్చే ఐపీఎల్‌లో మారనున్న అతడి రోల్!



వచ్చే ఐపీఎల్ సీజన్ కోసం కెప్టెన్ సంజూశాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు అట్టి పెట్టుకున్న విషయం తెలిసిందే. వికెట్ కీపర్ బ్యాటర్ అయిన సంజూ ఈనేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నాడు. వికెట్ కీపింగ్ బాధ్యతలను అతడు త్యాగం చేయనున్నాడు. ఇన్నాళ్లు ఆ బాధ్యతలను నిర్వర్తించిన సంజూ.. ఇక మీదట యువ ఆటగాడు ధ్రువ్ జురెల్‌కు వాటిని అప్పగించేందుకు సిద్ధమవుతున్నాడు. బ్యాటింగ్‌తోపాటు సారథ్య బాధ్యతలపైనే పూర్తిగా దృష్టి సారించేందుకు అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇదే విషయమై ధ్రువ్ జురెల్‌తో చర్చించానని సంజూ తెలిపాడు. ముఖ్యంగా టీమ్ఇండియా రెండో చాయిస్ టెస్టు వికెట్ కీపర్‌గా అతడు ఎదిగిన తర్వాత.. వికెట్ల వెనక బాధ్యతలు నిర్వర్తించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు శాంసన్ వెల్లడించాడు. అయితే.. తామిద్దరమూ వికెట్ కీపింగ్ బాధ్యతలను పంచుకునే అవకాశాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు. "నేను ఈ విషయాన్ని బయటకు చెప్పలేదు. కానీ, టెస్టు వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ రాణించాడు. ఐపీఎల్‌లో కూడా ఆ బాధ్యతలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది చర్చించే అంశమే. మేమిద్దరమూ గ్లోవ్స్ షేర్ చేసుకుంటామని అనుకుంటున్నాను. ఇప్పటివరకూ ఫీల్డర్‌గా ఉంటూ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించలేదు. అయితే.. అది నాకో సవాల్. దీని గురించి ధ్రువ్ జురెల్‌కు చెప్పాను. జట్టు సారథిగా నేను నా బాధ్యతలు నిర్వర్తించాలి. మరోవైపు టీమ్‌కే తొలి ప్రాధాన్యం. జట్టు అగ్రస్థానంలో ఉండాలి. అదే సమయంలో ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని సంజూ ఓ యూట్యూబ్ చానల్‌తో మాట్లాడుతూ వివరించాడు. ఇక జురెల్ ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అయితే.. రిషభ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్‌తో జట్టులోకి పునరాగమనం చేయడంతో జురెల్ వికెట్ కీపర్ బాధ్యతలు కోల్పోవాల్సి వచ్చింది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలోని పెర్త్ టెస్టులో వీరిద్దరూ ఆడినప్పటికీ.. అడిలైడ్, బ్రిస్బేన్ టెస్టుల్లో జురెల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఇక రాజస్థాన్ రాయల్స్ సంజూ శాంసన్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, హెట్‌మైర్, సందీప్ శర్మలను అట్టిపెట్టుకున్న విషయం తెలిసిందే.

# టీమిండియా జట్టులో కీలక మార్పు..
# అశ్విన్ ప్లేస్‌లో ఆ యంగ్ ప్లేయర్



డిసెంబర్ 26 నుంచి ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ మైదానంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య 4వ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఇరు జట్లూ చెమటోడ్చుతున్నాయి. ఈ మ్యాచ్‌లో విజయం రెండు జట్లకు తప్పనిసరి కాబట్టి, గెలిచిన జట్టు సిరీస్‌లో ఆధిక్యాన్ని కొనసాగించడమే కాకుండా %ఔజ% ఫైనల్ రేసుకు చేరువలో ఉంటుంది. కానీ ఈలోగా, %దీజజ×% భారత జట్టులో కీలక మార్పు చేసింది. గాబా టెస్ట్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన స్పిన్నర్ ఆర్ అశ్విన్ స్థానంలో యువ స్పిన్నర్‌ను ఎంపిక చేసి, అతన్ని ఆస్ట్రేలియాకు పంపనుంది.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చివరి రెండు టెస్టుల కోసం భారత క్రికెట్ జట్టులో ముంబై ఆఫ్ స్పిన్నర్ తనుష్ కోట్యాన్ చోటు దక్కించుకున్నాడు. ఆర్ అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అతని స్థానంలో తనుష్ కొట్యాన్‌కు అవకాశం లభించింది. ఈ ఆటగాడు మంగళవారం మెల్‌బోర్న్‌కు వెళ్లనున్నాడు. తనుష్ కోట్యాన్ కూడా అశ్విన్ లాగా ఆఫ్ స్పిన్నర్, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌లో జట్టుకు ఉపయోగకరంగా ఉంటాడు. తాజాగా ఆస్ట్రేలియా ఎతో జరిగే అనధికారిక టెస్టు సిరీస్‌లో కూడా ఆడే అవకాశాన్ని ఆ ప్లేయర్ అందుకున్నాడు.

26 ఏళ్ల తనుష్ కొట్యాన్ ఇప్పటివరకు 33 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 101 వికెట్లు పడగొట్టాడు. కోట్యాన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 2 సెంచరీలు, 13 అర్ధ సెంచరీలతో సహా 1525 పరుగులు చేశాడు. కోట్యాన్ గత ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం అశ్విన్‌కి బదులుగా టీమ్ ఇండియాలో చేరిన తనుష్ కొట్యాన్‌కి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం దక్కుతుందా అనేది ప్రశ్న. బుధ లేదా గురువారాల్లో తనుష్ ఆస్ట్రేలియా చేరుకోనుండగా.. డిసెంబర్ 26 నుంచి మెల్ బోర్న్ వేదికగా నాలుగో టెస్టు ఆడే అవకాశాలు తక్కువ. అయితే, అతను సిడ్నీలో జరిగే చివరి టెస్టులో ఆడే అవకాశం లభించవచ్చు. అయితే జడేజా, వాషింగ్టన్ సుందర్ జట్టులో ఉండడంతో తనుష్‌కు అవకాశం రావడం కష్టమే.

# మనుబాకర్‌కు దక్కని చోటు..
## 'ఖేల్ రత్న' నామినేషన్లపై వివాదం..!



పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి భారత పతాకాన్ని రెపరెపలాడించిన షూటర్ మను బాకర్. వ్యక్తిగత, మిక్స్‌డ్ డబుల్స్‌లో పతకాలను దక్కించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్‌ను సాధించిన తొలి అథ్లెట్‌గా నిలిచి చరిత్ర సృష్టించింది. అయితే, తాజాగా ఖేల్ రత్న అవార్డుల కోసం నామినేషన్ల జాబితాలో ఆమెకు చోటు దక్కలేదని వార్తలు వస్తున్నాయి. ఇదే ఇప్పుడు క్రీడావర్గంలో తీవ్ర చర్చకు దారితీసింది. మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు కోసం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో మనుబాకర్ పేరు లేదని సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

అయితే, అధికారిక వర్గం మాత్రం మను బాకర్ అసలు దరఖాస్తు చేయలేదని ఓ ప్రకటన ఇచ్చింది. దీనిపై మను తండ్రి స్పందిస్తూ.. క్రీడా అత్యున్నత పురస్కారం కోసం తాము అప్లికేషన్ పంపినట్లు వెల్లడించారు. 12 మందితో కూడిన జాతీయ స్పోర్ట్స్ డే కమిటీ మాత్రం మనుబాకర్‌కు అవకాశం ఇవ్వనట్లు తెలుస్తోంది.

"ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్ కూడా అవార్డుల కోసం అడగాలా? ప్రభుత్వంలోని ఓ అధికారి నిర్ణయించారు. కమిటీ సభ్యులు సైలెంట్ అయిపోయారు. ఇదేనా మీరు అథ్లెట్లను ప్రోత్సహించే పద్ధతి? నాకు అస్సలు అర్థంకావడం లేదు.

మేం పురస్కారం కోసం దరఖాస్తు చేశాం. కానీ, కమిటీ నుంచి ఎలాంటి ప్రతిస్పందన రాలేదు. ఇలాగైతే తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనమని తల్లిదండ్రులు ఎలా ప్రోత్సహిస్తారు? వారిని కూడా ఐఆర్ఎస్ లేదా ప్రభుత్వ ఉద్యోగిగా మారమని చెబుతారు" అని మను తండ్రి రామ్‌కిషన్ బాకర్ వెల్లడించారు. మనబాకర్‌కు 2020లో అర్జున అవార్డు వరించింది.

మను బాకర్ దరఖాస్తు చేయలేదని అధికారులు పేర్కొంటున్నవేళ.. మహ్మద్ షమీ విషయాన్ని క్రీడాభిమానులు గుర్తుచేస్తున్నారు. షమీ దరఖాస్తు చేయకపోయినా ఈ ఏడాది అర్జున అవార్డుతో కేంద్రం సత్కరించింది. గత వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫైనల్‌కు చేరడంలో కీలకపాత్ర పోషించడంతోపాటు క్రికెట్‌కు అందించిన సేవలకుగాను పురస్కారం దక్కింది.

బీసీసీఐ ప్రత్యేకంగా సిఫార్సు చేసింది. ఇప్పుడు కూడా మనుబాకర్ విషయంలోనూ షూటింగ్ సమాఖ్య దృష్టిసారించాలనే డిమాండ్లూ వస్తున్నాయి. బయటకు వెల్లడైన జాబితా ప్రకారం.. హాకీ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ఉన్నట్లు తెలుస్తోంది.

## విజయ్ హజారే ట్రోఫీ.. దంచికొట్టిన
# రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్



మరో ఎనిమిది వారాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఈ మెగా టోర్నీ కోసం త్వరలోనే జట్టును ప్రకటించనున్నారు. దీంతో జట్టులో చోటు దక్కించుకోవాలనే లక్ష్యంతో విజయ్ హజారే ట్రోఫీ (%ఎఱయిఎ ఋఓఋతీవ ుతీశీజూష్ట్రవ%) (వన్డే)లో కొంతమంది భారత ఆటగాళ్లు అదరగొడుతున్నారు. ఇప్పటికే ముంబయి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఓ శతకం చేయగా.. తాజాగా రుతురాజ్ గైక్వాడ్ (%=బ్బతీఋయి +ఋఱఎఋఽ%),ఇషాన్ కిషన్‌లు భారీ సెంచరీలు బాదేసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

సోమవారం సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ (148లిబీ 74 బంతుల్లో 16 ఫోర్లు, 11 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్న గైక్వాడ్ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. దీంతో సర్వీసెస్ నిర్దేశించిన 206 పరుగుల మోస్తరు లక్ష్యాన్ని ముంబయి ఒక వికెట్ కోల్పోయి 20.2 ఓవర్లలోనే ఛేదించింది.తొలుత బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ 48 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌటైంది. మోహిత్ అహ్లావత్ (61) టాప్ స్కోరర్. సురజ్ (22),రజత్ పలివాల్ (22), అర్జున్ శర్మ (24), పూనమ్ పూనియా (26) పరుగులు చేశారు. మహారాష్ట్ర బౌలర్లలో ప్రదీప్ 3, సత్యజిత్ 3, ముకేశ్ చౌదరి 2, రజనీష్ గుర్బానీ, అజీమ్ కాజీ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**ఇషాన్ కిషన్ 64 బంతుల్లో**

మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఝార?ండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మణిపూర్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఝార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ (%×ంష్ట్రుఅ ఖఱంష్ట్రుఅ%) (134బీ 78 బంతుల్లో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో విరుచుకుపడ్డాడు. దీంతో ఆ జట్టు 28.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ 64 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉత్కర్ష్ సింగ్ (68) రాణించాడు.

# హైదరాబాదీ ప్లేయర్‌కి
# ఏమైంది?..



జాతీయ జట్టులో సీడీసీ రికార్డులపై సెంచరీల రికార్డును లిఖించిన టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ.. దేశవాళీ క్రికెట్‌లో మాత్రం అంతగా రాణించలేకపోతున్నారు. నెల రోజుల క్రితం దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలతో రికార్డు సృష్టించిన తిలక్ వర్మ ఇప్పుడు దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయాడు.

గత నవంబర్‌లో టీమిండియా 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటించింది. ఈ సమయంలో జట్టులో ఆడే అవకాశం దక్కించుకున్న తిలక్ వర్మ.. వరుసగా రెండు టీ20ల్లో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. సెంచూరియన్‌లో జరిగిన మూడోలో అజేయంగా 107 పరుగులు చేసిన తర్వాత, జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన 4వలో అజేయంగా 120 పరుగులు చేయడం ద్వారా తిలక్ వర్మ తనకంటూ ఓ గుర్తింపును సొంతం చేసుకున్నాడు.

అయితే దేశవాళీ క్రికెట్‌లో మాత్రం తిలక్ వర్మ ఫాప్ షో కనబరించాడు. 2 రోజుల క్రితం ప్రారంభమైన దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో తిలక్ ఫ్లాప్ షో కొనసాగింది. వరుసగా 2 మ్యాచ్‌ల్లో సున్నాకి అవుటయ్యాడు.

ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న తిలక్ వర్మ.. ముంబైతో జరిగిన రెండో మ్యాచ్‌లో మళ్లీ ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో తిలక్ కేవలం 2 బంతులు మాత్రమే ఎదుర్కొని ఖాతా కూడా తెరవలేకపోయాడు. అంతకుముందు నాగాలాండ్‌పై కూడా తిలక్ సున్నాకి అవుటయ్యాడు.

ముంబైతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 50 ఓవర్లు మొత్తం ఆడలేక 38.1 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో ఆ జట్టు 130 పరుగులు చేసే సమయంలో 5 వికెట్లు కోల్పోయింది. దీని తర్వాత కూడా కోలుకోలేక స్వల్ప పరుగులకే ఇన్నింగ్స్‌ను ముగించారు. ముంబై తరఫున వినోద్ 4, ఆయుష్ మ్హాత్రే 3 వికెట్లు తీశారు. ఈ లక్ష్యాన్ని ఛేదించిన ముంబై జట్టు కూడా విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తనుష్ కొట్యాన్ అజేయంగా 39, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 44 పరుగులతో పేలుడు ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 7 వికెట్లు కోల్పోయి 25.2 ఓవర్లలో విజయాన్ని అందుకుంది.

